

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 21, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు


## మేడారంలో రూ.110 కోట్లతో అభివృద్ధి పనులు



16 పేజీలో

- జాతర విజయవంతానికి అధికారుల ఫోకస్
- సుమారు 16 వేల మంది ఉద్యోగులు విధుల్లో..
- మంత్రి సీతక్క ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాట్లు

**ములుగు, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరను గిరిజన సాంప్రదాయాల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని



వివరాలు 2లో..

# నేడే మహాఘట్టం
# దేవతలు ఆగమనం

- గద్దెలకు చేర్చేందుకు పయనమైన పూజారులు
- కన్నెపెల్లి నుండి సారలమ్మ, కొండాయి నుండి గోవిందరాజు, పూనుకొండ్ల నుండి పగిడిద్దరాజు
- గురువారం చిలకలగుట్ట నుండి మేళతాళాలతో, డోలువాయిద్యాలతో, తుపాకీ శబ్దాలతో ఆగమనం
- శుక్రవారం కోట్లాది మంది భక్తులు తల్లులకు తనివితీరా మొక్కులు
- శనివారం రోజున తిరిగి గద్దెల నుండి వన ప్రవేశం
- సిద్దమైన మేడారం సమ్మక్క పూజారులు, కన్నెపెల్లి సారలమ్మ పూజారులు

**మేడారం, ప్రభాతవార్త :**

మహాజాతర మొదలుకానుంది. కోట్లాది మంది భక్తులు దేవతల రాకకోసం ఎదురు చూస్తున్నారు. నేడు బుధవారం మహా ఘట్టం ప్రారంభం కానుంది. దేవతల దీవెనల కోసం కొలువులో ఉన్న పూజార్లతో ఆగమనమై సాయంత్రానికి మేడారం చేరుకోనున్నారు. గురువారం ఉదయం పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు ఆధ్వర్యంలో మూడు గ్రామాల నుండి మేడారానికి తీసుకురావాల్సిన దేవతలను తీసుకు వచ్చేందుకు ఇక్కడి నుండి వేరు వేరుగా వెళ్తారు. కొండాయిలోని గోవిందరాజు, కన్నెపెల్లిలోని సారలమ్మ, పూనుగొండ్లలోని పగిడిద్ద రాజును సిద్ధం చేసి పెనక వంశస్తులు పయనం చేస్తారు. అక్కడ బయలు దేరి లింగాల మీదుగా గోవిందరావుపేట మండలం లక్ష్మీపురంలో విడిది చేస్తారు. పోలీసుల బందోబస్తు రోప్‌ప్రాడు మధ్యన






## వనమంతా.. జనమే

7 పేజీలో

నేటి నుండి ప్రారంభం
కానున్న జనజాతర
ముస్తాబైన అమ్మవారి గద్దెలు
సకల ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ప్రభుత్వం
పోలీసుల పహారాలో మేడారం
మంత్రి సీతక్క పర్యవేక్షణలో
భక్తులకు తగు సదుపాయాలు

**హన్మకొండ ప్రతినిధి ప్రభాతవార్త :**

ఆసియా ఖండంలోనే అతిపెద్ద జన జాతరగా ఆదివాసి గిరిజన సాంప్రదాయాలకు వనదేవతలైన వీరనారి మనులైన సమ్మక్క




# నేడే మహాఘట్టం, దేవతలు ఆగమనం ..!

మొదటి పేజీ తరువాయి :

మధ్యన పెనక వంశస్తులు సాయంత్రం 4 గంటలకు పయనమై పస్ర నుండి పడిగాపురం చేరుకుంటారు. ఇక్కడ పగిడిద్దరాజుకు ఆ గ్రామస్తులు పూర్వకాలం నుండి మొక్కులు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. అక్కడి నుండి 5 -6 గంటల సమయంలో మేడారం చేరుకుని సమ్మక్క





గుడికి చేరుతారు. ఎదుర్కోలు జరిగిన తరువాత గద్దెలపై ప్రతిష్ట చేయనున్నారు. ఇదే క్రమంలో కన్నెపెల్లి నుండి సారలమ్మను ప్రత్యేక బందోబస్తు నడుమ సాయంత్రం ఆరు గంటలకు పయమై 8 గంటలకు మేడారం చేరుకుంటుంది. ఈ ముగ్గురు దేవతలు ఆగమనం చేసి గద్దెలపై ప్రతిష్ట జరుగుతుంది. దేవతల కోసం ఎదురుచూసిన లక్షలాది మంది భక్తులు మొక్కులు సమర్పిస్తారు.



**-మరుసటి రోజు సమ్మక్క ఆగమనానికి ..**

మరుసటి రోజు గురువారం చిలకలగుట్టలో కొలువైన సమ్మక్క దేవతను తీసుకువచ్చేందుకు ప్రభుత్వం తరుపున అధికార యంత్రాంగం సిద్దమవుతుంది. పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు ఆధ్వర్యంలో సమ్మక్క ప్రధాన పూజారి కొక్కెర కృష్ణ, మునేందర్, మిగతా పూజార్లతో కలిసి ఊరిలోని గుడిలో ప్రత్యేక పూజలు చేస్తారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మంత్రి సీతక్క ప్రత్యేక అధికార లాంఛనాలతో అధికారులను పూజార్ల చెంతకు పంపిస్తారు. ప్రభుత్వం తరుపున కలెక్టర్, ఇద్దరు మంత్రులు, జిల్లా ఎస్పీ, చిలకలగుట్ట దగ్గర సమ్మక్క కోసం ఎదురు చూస్తారు.

# ‘జన‘జాతర పిలుస్తోంది

**నేటినుంచి మేడారం జాతర షురూ**

**అశేషంగా తరలివస్తున్న భక్తజనం**

**అడవిలో ఆధునిక నగరం**

**అందుబాటులోకి హెలికాప్టర్ సేవలు**

**40వేల సీసీ కెమెరాలతో నిఘా**

**ఎల్ఈడీ లైట్ల ఏర్పాటు**

**50 పడకల తాత్కాలిక ఆస్పత్రి**

**40 బైక్ అబులెన్స్‌లు**

**డ్రోన్‌లతో నిరంతరం నిఘా**

**ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు**

వరంగల్, ప్రభాతవార్త :

‘గిరి‘జన జాతరకు వేళయింది. రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర బుధవారం నుంచి ప్రారంభం కానుంది. ఆదివాసీల ఆరాధ్యదైవం సమ్మక్క-సారలమ్మకు వైభవంగా మహాపూజ నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. మేడారంలో భక్త ప్రవాహం పెరుగుతుంది. సమ్మక్క-సారమ్మ గద్దెల చుట్టూ ఉన్న క్యూలైన్ బారికేడ్లన్నీ నిండిపోతున్నాయి. లక్షలాది మంది జాతరకు చేరుకోవడంతో భక్తులతో అంతా కళకళలాడుతుంది. గద్దె పరిసరాల చుట్టూ ఏర్పాటు చేసిన బెల్లం, కొబ్బరికాయ, మద్యం, కోళ్ల తదితరు దుకాణాలన్నీ కిటకిటలాడుతూ సందడిగా కనిపించాయి. ఎక్కడ చూసినా భక్తుల కేరింతలు, శివసత్తుల పూనకాలతో, ఎదురుకోల్ల కోలాహాలంతో జాతర ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. జాతరకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు రెండు కోట్ల మంది వస్తారని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అందుకు తగినట్లు ఏర్పాట్లు చేస్తోంది.

**హైటెక్ హంగులు..**

రాష్ట్ర ప్రభుత్వం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆధునిక సౌకర్యాలను కల్పిస్తోంది. మేడరాన్ని ఆధునిక నగరంగా తీర్చిదిద్దారు. పగటిపూటను తలపించేలా ఎల్ఈడీ లైట్ల వెలుతురులో అడవి మురిసిపోతుంది. మేడారాకిని వెళ్లే భక్తుల కోసం పర్యాటకు శాఖ హెలికాప్టర్ సేవలకు అందించనుంది. హనుమకొండ నుంచి మేడారం వరకు భక్తులు హెలికాప్టర్లో వెళ్లవచ్చు, ఇందులో ప్రయాణించిన వారికి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఉంటుంది. గత మూడు జాతరల నుంచి ప్రభుత్వం ఈ సేవలను అందిస్తోంది.

**15వేల సిబ్బందితో..**

జాతరకు భారీ ఎత్తున వచ్చే భక్తులను కంట్రోల్ చేయడం కత్తిమీద సాములాంటిది. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరకుండా ఎక్కడికక్కడ సీసీ కెమోరాలు ఏర్పాటు చేశారు. జాతర పరిసరాల్లో 500పైగా సీసీ కెమోరాలు ఏర్పాటు చేశారు. వీటిని కమాండ్ కంట్రోల్ రూం కనెక్ట్‌చేసి పోలీసులు ఆధ్వర్యంలో జాతరను పర్యవేక్షిస్తున్నారు. జాతరలో 14వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రతిచోట పోలీస్ నిఘా ఉండేడా జాతర మొత్తం పోలీసు బలగాలను ఏర్పాటు చేశారు. గగనతలం నుంచి మేడారంలో శాంతి భద్రతలను పర్యవేక్షించేందుకు 15 డ్రోన్ కెమెరాలను వినియోగిస్తున్నారు.

**జాతర గైడ్ యాప్..**

జాతరకు సంబంధించిన వివరాలకు కోసం మేడారం జాతర గైడ్



యాప్‌ను అధికారులు అందుబాటులోకి తెచ్చారు. జాతరకు సంబంధించిన వివరాలు ఇందులో పొందుపరిచారు. పార్కింగ్ స్థలాలు, తాగునీరు. వైద్యశిబిరాలు, ఆర్టీసీ బస్టాండ్, మరుగుదొడ్లు, స్నానఘట్టాలు, హెల్ప్ లైన్, రూట్ వివరాలు తదితర వివరాలతో గైడ్ యాప్‌ను తయారు చేశారు. అలాగే మేడారం జాతర వివరాలను ప్రత్యేక్ష ప్రసారం చేసేందుకు ఏర్పాటు చేశారు. భారీ ఎల్ఈడీ తెరలను ఏర్పాటు చేసి జాతర విశేషాలను ఎప్పటికప్పుడు ప్రసారం చేస్తున్నారు. జాతర సమయంలో విపరీతమైన రద్దీతో ఎవరైనా తప్పిపోతే వారి ఫొటోలను కూడా ఈ తెరపై చూపించేందుకు ఏర్పాట్లు చేశారు.

**50 పడకలతో ఆస్పత్రి..**

జాతరకు తరలివచ్చే భక్తులకు వైద్య సేవలందించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇందుకు మేడారంలో 50పడకలతో తాత్కాలిక ఆస్పత్రిని ఏర్పాటు చేశారు. అలాగే మేడారం వెళ్లే మార్గంలో 42 వైద్య శిబిరాలు, జాతర పరిసరాల్లో 30 వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నారు. ప్రతి శిబిరంలో వైద్యులు, పారామెడికల్ సిబ్బంది 24 గంటలపాటు అందుబాటులో ఉండనున్నారు. జాతరలో భక్తుల రద్దీ ఎక్కవగా ఉంటుందని, వీలైనంత త్వరగా రోగులను వైద్య శిబిరాలు, సమీపంలోని ఆస్పత్రులకు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. అలాగే బైక్ అంబులెన్స్ సేవలను జాతరలో ప్రారంభించారు. మొత్తం 40 బైక్ అంబులెన్స్‌లను ఏర్పాటు చేశారు. అలాగే జంపన్న వాగు పరిసర ప్రాంతాల్లో గజ ఈతగాళ్లు ఉండేలా ఏర్పాట్లు చేశారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో క్యూలైన్లలో దర్శనం కోసం వేసి ఉన్న భక్తుల ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేయనున్నారు.

**55 ఎకరాల్లో బస్‌స్టాండ్..6వేల బస్సులు**

జాతరకు వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం మేడారంలో 55 ఎకరాల్లో బెస్‌క్యాంప్‌తో కూడిన బస్‌స్టాండ్‌ను ఏర్పాటు చేసింది. ఒకేసారి 30 వేల మంది క్యూలైన్లో ఉండేలా బేస్‌క్యాంప్ ఏర్పాటు చేశారు. 7 కిలో మేటర్ల పొడవునా 50 క్యూలైన్లను నిర్మించారు. మహాజాతరకు రాష్ట్ర వ్యాప్తంగా 51 సెంటర్ల నుంచి ఆరువేలకు పైగా ఆర్టీసీ బస్సులు సిద్ధం చేశారు. దాదాపు 15వేల మంది సిబ్బంది జాతర కోసం పనిచేస్తున్నారు. అలాగే జాతరకు వచ్చే భక్తుల కోసం దక్షిణ మధ్య రైల్వే 30 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది.

**నిరంతర విద్యుత్..**

జాతరలో ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఇందుకు రెండు సబ్‌స్టేషన్ల ద్వారా 14 గంటల పాటు నిరంతరాయంగా విద్యుత్ అందించనున్నారు. ఇందుకు 208 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు. ఇద్దరు సీజీఎంలు వి.మోహన్‌రావు, కిషన్ పర్యవేక్షణలో 134 మంది ఇంజనీర్లు, 400 మంది ఆపరేషన్ ఉద్యోగులు నిరంతరం సేవలు అందజేసేందుకు సిద్ధం చేశారు. ఈ మేరకు మేడారం జాతరలో ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

## నాసిరకంగా గ్రామపంచాయతీ, మహిళా భవన కార్యాలయ నిర్మాణాలు

**కాంట్రాక్టర్ అవతారమెత్తిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిదులు**

**నడికూడ కాంగ్రేస్ నాయకుల ఆరోపణలు**

నడికూడ,ప్రభాతవార్త:



నడికూడ మండల కేంద్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనం,మహిళా భవనాలు నాణ్యత లేకుండా నాసి రకంగా నిర్మించారని నడికూడ కాంగ్రేస్ నాయకులు ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిదులే కాంట్రాక్టర్‌లుగా మారి నిర్మాణాలు చేపట్టారని నిర్మించి నెలలు గడవక ముందే పగుళ్లు ఏర్పడుతున్నాయని వారు ఆరోపించారు. మంగళవారం నడికూడలోని నూతనంగా కట్టిన గ్రామ పంచాయతీ భవనం.మహిళా సమైఖ్య భవనాలను నడికూడ కాంగ్రేస్ పార్టీ గ్రామ కమిటి ఆద్వర్యంలో పరిశీలించారు.గ్రామ కమిటి అద్యక్షులు తాళ్ళ నవీన్,నాయకులు ఏండిగ రాజేశ్వరావు,బొమ్మ చంద్రమౌళి,వాంకె రాజయ్యా, నారగాని కుమారస్వామి,అట్టెం బాబు,నవీన్,దుప్పటి క్రిష్టపర్ తది తరులు పరిశీలించి అనంతరం గ్రామపంచాయతీ ఆవరణంలో విలకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలన కోసం ప్రజా ధనంతో కట్టిన గ్రామపంచాయతీ భవనం కట్టిన కొన్ని రోజులకే పాడవడం మొదలవుతుందని అన్నారు.కొన్ని సంవత్సరాల పాటు మన్నికతో ఉండాల్సిన గ్రామ పంచాయతీ భవనం నెలలు గడవకముందే గదుల్లో కుంగడం మొదలవుతుందని అన్నారు.అంతే కాకుండా గ్రామంలో కట్టిన మహిళా సమైఖ్య భవనం బేస్‌మెంట్ పిల్లర్ వద్ద పగుళ్లు రావడం జరుగుతుందని బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన పనులన్ని నాసిర కంగానే ఉన్నాయని వారు ఆరోపించారు.నాణ్యతా ప్రమాణాలు చూడాల్సిన అధికారులు చూసీచూనట్టుగా వ్యవహరించడం సంబందిత కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు చేశారన్నారు.బీఆర్ఎస్ నేతలే కాంట్రాక్టర్ అవతా రమెత్తి అధికార పార్టీ అండతో పనులు చేశామా బిల్లులు తీసుకున్నామా అన్న చందంగా పనులు చేయడం జరిగిందని విమర్శించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు గ్రామపంచాయతీ భవనాన్ని,మహిళా సమైఖ్య భవనాన్ని పరిశీలించి సంబందిత కాంట్రాక్టర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని వారు పత్రికా ముఖంగా జిల్లా అధికారులను కోరారు.



# లేగదూడలపై హైనా దాడి

**చిల్పూర్, ఫిబ్రవరి20 (ప్రభాతవార్త) :**
లేగదూడలపై హైనా దాడిచేసిన సంఘటన చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో జరిగినట్లు ఫారెస్ట్ సిబ్బంది తెలిపారు. వారి వివరాల మేరకు మల్కాపూర్ గ్రామంలోని ముగ్గురు రైతులు చింతల రవి, నాగారపు గట్టయ్య, భూక్య బాలులకు చెందిన లేగదూడల మీద హైనా దాడిచేసినట్లు తెలిపారు. విషయంతెలుసుకున్న ఫారెస్ట్ సిబ్బంది ఎండి.జరీనా బేగంతోపాటు ప్రాథమిక పశువైద్యాధికారులు సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించినట్లు తెలిపారు.

## యువకుడిపై కేసు నమోదు

**గార్ల, ఫిబ్రవరి20 (ప్రభాతవార్త):**
మండలంలో మైనర్ బాలిక అదృశ్యానికి కారణమైన ఒయువకుడిపై పోక్సో చట్టం కింద కేసునమోదు చేసినట్లు ఎస్సై ఎస్. జీనత్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల బాలిక అదృశ్యంపై బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగిందని, మండల పరిధి ఒగ్రామానికి చెందిన ఒమైనర్ బాలిక అదృశ్యానికి అదేగ్రామానికి చెందిన యువకుడు కారణం కాగా యువకుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# వాహనం అదుపుతప్పి బోల్తా.. ఒకరు మృతి

**చిల్పూర్, ఫిబ్రవరి20 (ప్రభాతవార్త) :**
వాహనం అదుపుతప్పి బోల్తాపడిన సంఘటనలో ఒకరు మృతిచెందగా మరొకరు తీవ్రంగా గాయపడిన సంఘటన చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల-హన్మకొండ రహదారిపై నెలకొంది. ఎస్ఐ బొల్లం వినయ్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు.. టీఎస్ 24 ఎఫ్4446 నంబరుగల కారులో వరికుప్పలనాగరాజు (30) హన్మకొండ నుంచి చిన్నపెండ్యాల వైపు ఇంటికి తిరిగి వస్తుండగా ఎల్లమ్మ దేవాలయం వద్ద రోడ్డు పక్కన కాలువలోకి కారు అదుపుతప్పి దూసుకపోవడంతో పాటు బోల్తాపడడంతో అందులోప్రయాణిస్తున్న రాజవరం గ్రామ వడ్డెర కాలనీకి చెందిన వరికుప్పల నాగరాజు మృతిచెందగా అదేవాహనంలో ప్రయాణిస్తున్న మరొకరికి తీవ్రంగా గాయాలు కాగా అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**మఠంపల్లి ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామిఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తులనడుమ అర్చకులు శాస్త్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూ రు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి న ర్సింహమూర్తి,

# సామాజిక తనిఖీపై గ్రామ సభలు

**పెన్‌పహాడ్,20ఫిబ్రవరి,(ప్రభాతవార్త):**
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం నిర్వహణపై మండలంలోని వివిధ గ్రామాలైన సింగారెడ్డిపాలెం,పెన్‌పహాడ్, దుబ్బతండా,జల్మాల కుంటతండా,న్యూబంజారా హిల్స్,గూడెపుకుంట తండాలో 14వ విడత సామాజిక తనిఖీని గత ఐదు రోజులుగా నిర్వహించిన అనంతరం మంగళవారం గ్రామ సభలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డిఆర్‌పి సురేష్, ఈసి సంద మహేష్‌లు మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధిహామీ కూలీలకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు అందించేందుకు ఫీల్డ్ అసిస్టెంట్లు కృషి చేయాలని ,బ్యాంకు ఖాతాలకు ఆధార్‌కు సెల్ నెంబర్లు అనుసంధానం చేయాలన్నారు. సామాజిక తనిఖీ బృందం దృష్టికి వచ్చిన కూలీల సమస్యలను వెల్లడించేందుకు ఈ నెల 22న మండలస్థాయి సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఏలు ఏకస్వామి,బుచ్చన్న, రాంకుమార్, శ్రీనివాస్,సువర్ణ,అనూష,ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్‌లు



కవిత,జ్యోతి,పావని,సామాజిక తనిఖీ బృందం సభ్యులు,కూలీలు,తదితరులు పాల్గొన్నారు.

# నేడు నేరేడుచర్లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)**
నేరేడుచర్ల మండలంలోని తెలగారామయ గ్యూడెంలో 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేపడుతున్నందున ఈనెల 21న బుధవారం ఉదయం 10గం.లనుండి మధ్యాహ్నం 1గం.వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాస్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# రోడ్డు ప్రమాదంలో గరిడేపల్లి ఎస్ఐకి గాయాలు

**పెన్‌పహాడ్,20ఫిబ్రవరి,(ప్రభాతవార్త):**
రోడ్డు ప్రమాదంలో గరిడేపల్లి ఎస్ఐ ఈట సైదులుకు గాయాలైన సంఘటన మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం గ్రామ శివారులో మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఈట సైదులు సోమవారం రాత్రి విధులు ముగించుకుని సూర్యాపేట తన నివాసానికి కారులో బయలుదేరగా, తెల్లవారుజామున 5గంటలకు పొగ మంచు కమ్ము ఉండటంతో రోడ్డు సరిగా కనిపించక, అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. దీంతో ఎస్ఐ సైదులుకు స్వల్ప గాయాలు అయ్యాయి.ఈ ఘటనలో ఎస్ఐతోపాటు డ్రైవర్ ఓంకార్ కూడా ఉన్నారు. చికిత్స నిమిత్తం సూర్యాపేట ఆసుపత్రికి తరలించారు.

## తెగిపడిన కరెంటు వైరు, తృటిలో తప్పిన ప్రమాదం

**మోతె,20ఫిబ్రవరి,(ప్రభాతవార్త):**
లో వోల్టేజి కారణంగా మండల పరిధిలోని రాఘవపురం క్రాస్‌రోడ్డు వద్ద జనావాసాల మధ్య కరెంటు వైరు తెగిపడటంతో తృటిలో ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం గ్రామంలో జనాలు సంచరిస్తున్న సమయంలో విద్యుత్ వైరు తెగిపడింది.అదృష్టవశాత్తు ఆసమయంలోఎవరూ అక్కడ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది.
తక్షణమే కాలిపోయి ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్,తెగిన వైరు తీసివేసి కొత్తది ఏర్పాటు చేయాలని,మరోసారి ఇలాంటి ఘటనలు జరుగకుండా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# వైభవంగా భీష్మ ఏకాదశి అర్చనలు

**మేళ్లచెరువు ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)**
స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలోమంగళవారం భీష్మ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక అర్చనలు, పారాయణములు, అభిషేకములు, హారతులు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలతో సుదర్శన ం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

**మోతె,20ఫిబ్రవరి,(ప్రభాతవార్త):**
మండల పరిధిలోని మామి ల్లగూడెం గ్రామంలో జాతీయ ు గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులనుండి 13 లక్షల వ్యయం తో సిసి రోడ్డు పనులకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి మంగళవారం శంక ుస్థాపన చేశారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలను తనిఖీ చేసిన ఎంపిడిఓ సునీత

**నూతనకల్,20ఫిబ్రవరి,(ప్రభాతవార్త):**
మండల పరిధిలోని దిర్శనపల్లి ,పెద్దనెమిల ,బికుమల్ల గ్రామ పంచాతీలను మండల అభివృద్ధి అధికారిణి పి.సునీత మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆయా గ్రామాలలోని నర్సరీలను,స్మశాన వాటికలు,పల్లె ప్రకృతివనాలను సందర్శించారు. అనంతరం పెద్ద నెమిల పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపివో శ్రీరాములు,మాజీ సర్పంచ్ మరాటి రామస్వామి, పంచాయతీ కార్యదర్శి వినోద్,పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ, వెంకయ్య, ఉమారాణి, ఎఫ్ఏ కళ్యాణి, వనోసేవక్ వెంకన్న, గ్రామ పంచాయతీ సిబ్బంది గడ్డం వెంకన్న , వెంపటి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడివో ,ఎస్ఐలను సన్మానించిన లింగంపల్లి నాయకులు

**నూతనకల్,20ఫిబ్రవరి,(ప్రభాతవార్త):**
మండల అభివృద్ధి అధికారి సునీత, మండల ఎస్ఐ జూకూరి సైదులులను మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గోరుగంటి ఉషా రామ్‌కిషన్‌రావు, పార్టీ సీనియర్ నాయకులు ఉప్పుల పాపయ్యలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించి,అభిన ందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఏఈ లావణ్య, నాయకులు వేల్పుల వెంకన్న, దేశపంగు మురళి, నాగరాజు, ఎల్లయ్య, బొద్దని రమణయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాచాలీసా పారాయణములు

**మేళ్లచెరువు ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)**
స్థానిక పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమాచాలీసా పారాయణములు, సింధూరంతో అలంకరణ, తమలపాకులతో అర్చనలు, అభిషేకములు, అన్నప్రసా దవితరణ, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహనకృష్ణమాచార్యులు, కృష్ణప్రసాద్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాం

**-ఎమ్మెల్యే సత్యనారాయణ రావు**

**-గూడెపల్లిలో రైతులకు**

**అసైన్డ్ పట్టాలు పంపిణీ**

రేగొండ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం మండలంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ముఖ్యఅతిధిగా హాజరై శంకుస్థాపన చేశారు. రేపాకపల్లిలో రూ.20లక్షలు, రేపాకలో రూ.30లక్షలు, నాగుర్లపల్లిలో రూ.10లక్షలు, రాయపల్లిలో రూ.10లక్షలు, రంగయ్యపల్లిలో రూ.20లక్షలు, లింగాల గ్రామంలో రూ.40లక్షలు, కొడవటంచ గ్రామంలో రూ.20లక్షలు, గూడపల్లి గ్రామంలో రూ.10లక్షలు, బాగిర్తిపేట గ్రామంలో రూ.10లక్షలు, రూగొండలో రూ.50లక్షలు, జగ్గయ్యపేటలో రూ.40లక్షలు, తిరుమలగిరిలో



రూ.10లక్షలు, నారాయణపురంలో, వెంకటేశ్వర్ల పల్లిలో రూ.30లక్షలు, చిన్న కోడేపాకలో రూ.30లక్షలు, రూపురెడ్డిపల్లి రూ.20లక్షలు గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఐకేపి ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు శిక్షణ నిర్వహించి కుట్టుమిషన్లను అందజేశారు. మండలంలోని గూడపల్లి గ్రామంలో 40మంది రైతులకు 29ఎకరాల 28గుంటలగాను అసైన్డ్ పట్టాలను అందజేశారు. ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మండలంలో సీసీ రోడ్లతో పాటు ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. బాగిర్థిపేట క్రాస్ రోడ్డు నుండి నిర్మించేందుకు వారం పది రోజుల్లో శంకుస్థాపన చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే రోడ్డు నిర్మాణానికి అయ్యే నిధుల కోసం ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. ఈప్రాంత ఇలవేల్పు దైవమైన కొడవటంచ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయ అభివృద్ధికి కోటి రూపాయల నిధులను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎంపిపి పున్నం లక్ష్మీ-రవి, పిఏసిఎస్ ఛైర్మన్ నడిపెల్లి విజ్ఞన్‌రావు, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, తాసీల్దార్ సత్యనారాయణ స్వామి, నాయకులు నాయినేని సంపత్ రావు, గాజర్ల అశోక్, పుల్లూరి బాబురావు, బండి మహేందర్ గౌడ్, సూరం వీరేందర్, గుటోజు కిష్టయ్య, ఇప్పకాయల నరసయ్య, దుగ్యాల రాజేశ్వర రావు, చిగురుమామిడి కుమారస్వామి, ముల్కనూరు భిక్షపతి, ముకల భిక్షపతి, కోలేపాక సాంభయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఎస్సైని సన్మానించిన పవన్ శర్మ

కాళేశ్వరం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల లోని కాళేశ్వరం ఎస్సైగా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన భవానీ సేన్‌ను మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సైని శాలువాతో ఘనంగా సన్మానింపజేశారు. డిసిసి ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాస్ రెడ్డి, నిట్టూరి నాగేష్, లేతకరి రవి, పాల్గొన్నారు.

## మేడారం జాతరకు సెలవులు ప్రకటించాలని విజ్ఞప్తి

**-ఆర్‌యుపిపి మండల అధ్యక్షుడు ఆలోతు ప్రతాప్**

కాటారం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

జాతీయ మహా జాతరగా పేరుపొందిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రంలో 3రోజులు 21, 22, 23 జాతర రోజులను సెలవు ప్రకటింపజేయాలని కోసం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి విన్నవించినట్లు ఆర్‌యుపిపి కాటారం మండల అధ్యక్షుడు ఆలోతు ప్రతాప్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుపొందిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర తెలంగాణ ఆరష్ట్రంలో నెలకొని ఉండడం అందరి అదృష్టం అని, ఇంతటి విశిష్టత కలిగిన గిరిజన జాతరకు గత ప్రభుత్వం అధికారికంగా సెలవులు ప్రకటించకపోవడం దారుణం, శోచనీయమన్నారు. కావున తమరి సారథ్యంలో ఏర్పడ్డ నూతన ప్రజా ప్రభుత్వం ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన, కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ గిరిజన జాతరకు నేటి నుండి 23వరకు సెలవు దినాలుగా ప్రకటించాలని ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన కోరుతున్నట్లు వారు ప్రకటించారు.

## బిసీ కుల గణనకు అసెంబ్లీ ఆమోదంపై హర్షం

కాటారం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



బీసీ జన కుల గణనకు అసెంబ్లీ ఆమోదంపై హర్షం వ్యక్తం చేస్తూ, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని యూత్ కాంగ్రెస్ నాయకులు మొగిలి రాజ్ కుమార్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో బీసీల కులగణనపై అసెంబ్లీలో తీర్మాణం ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించిన శాసనసభ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు భావిభారత ప్రధాని రాహుల్ గాంధీ చిరకాల కోరిక బిసీ కులగణను రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం పొందడం హర్షాదాయకం అన్నారు రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బీసీల ఐక్యత చాటాలని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ స్థానాలు అత్యధికంగా గెలిపించుకోవాలని కోరారు. పార్లమెంట్‌లో కూడా బిసీల తీర్మాణం చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీనేనని యూత్ కాంగ్రెస్ నాయకులు మొగిలి రాజ్‌కుమార్ యాదవ్ అన్నారు.

## ఉచిత బస్సు ప్రయాణం కోసం ఆధార్ తప్పనిసరి

గణపురం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులకు మహిళలు ఉచిత బస్సుసలను సద్వినియోగం చేసుకోవాలంటే ఒరిజినల్ ఆధార్ కార్డును తప్పకుండా తీసుకొని రావాలని పరకాల డిపో మేనేజర్ రవిచందర్ తెలిపారు. గణపురం మండలకేంద్రంలో కూరగాయల మార్కెట్‌లో మేడారంకు ప్రత్యేక బస్సులను ప్రారంభించామని, పురుషులకు గణపురం నుండి మేడారంకు రూ.200, చిన్నపిల్లలకు రూ.120 టికెట్ ధరలను తెలిపారు. మంగళవారం నుండి జాతర పూర్తయ్యే వరకు బస్ సర్వీసు ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్‌వైజర్ కృష్ణకుమారి, క్యాంప్ ఇంచార్జ్ రమేష్ గౌడ్, సదానందం, మాణిక్యం, మహేందర్, రాజేందర్, సాంభయ్య, ఓదేలు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర వంతెన వద్ద పోలీసుల తనిఖీలు

కాళేశ్వరం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం అంతర్ రాష్ట్ర వంతెన వద్ద మంగళవారం కాళేశ్వరం ఎస్సై భవానీ సేన్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలను నిర్వహించారు. మేడారం జాతర కావడంతో మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో వాహనాల రాకపోకలు ఉండడంతో తనిఖీలు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. తనిఖీలలో భాగంగా వాహనాల ధృవపత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్‌లను పరిశీలించి పత్రాలు లేని వాహనదారుల వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు విచారించారు. మేడారం జాతర సందర్భంగా వాహనాలు ఎక్కువగా వెళ్తుంటాయని కావున నెమ్మదిగా వెళ్లాలని వాహనదారులకు ఎస్సై భవానీ సేన్ సూచించారు. తనిఖీల్లో వారివెంట సివిల్ పోలీసులు, సిఆర్‌పిఎఫ్ జవాన్‌లు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు విద్యార్థిని ఎంపిక

రేగొండ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త




రాష్ట్రస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ రేగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎంపికైంది. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్టులు ఫోరం ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్, తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించారు. టాలెంట్ టెస్ట్‌లో జిల్లాలో 20పాఠశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. రేగొండ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పోలేపాక అంజివర్షిణి ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఫోరం ప్రతినిధులు రఘోత్తం రెడ్డి, రాజబాబు, ప్రభాకర్ రెడ్డి, రాధాకృష్ణలు తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన అంజివర్షిణిని జిల్లా విద్యాధికారి రామ్ కుమార్, జిల్లా అడిషనల్ డైరెక్టర్ రాజేందర్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుని లక్ష్మీప్రసన్న అభినందించారు. అంజి వర్షిణీతో పాటు సైన్స్ ఉపాధ్యాయులు రాధాకృష్ణ, సాంభశివుడు, రంజాన్లను అభినందించారు. రాష్ట్ర స్థాయిలో జరిగే సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో అంజి వర్షిణీ పాల్గొననున్నట్లు ప్రధాన ఉపాధ్యాయులు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం వైనాల దేవేందర్, శ్యాంసుందర్ రెడ్డి, సంధ్యారాణి, సాంభయ్య, శ్రీలత, కోటి, అనసూయ పాల్గొన్నారు.

## జాతర పనులను పరిశీలించిన జాయింట్ కలెక్టర్

చిట్యాల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



మండలం లోని వెంచరామి గ్రామ శివారు పూరేడు గుట్ట మినీ సమ్మక్క-సారలమ్మ జాతరలో కల్పించిన ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నేటి నుండి 24వరకు జరిగే సమ్మక్క-సారలమ్మ జాతర కోసం భక్తులు సుమారుగా 2లక్షల మంది ప్రతి జాతర సందర్భంగా హాజరవుతారని కమిటీ నిర్వాహకులు తెలిపారు. జాతరలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక నిధులతో సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు తెలిసింది. ఈమేరకు జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు జాతరలో కల్పించాల్సిన ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంపిడిఓ రామయ్య, ఎంపిఓ రామకృష్ణ, ఇంచార్జ్ తాసీల్దార్ శివతేజ, పంచాయతీ రాజ్ ఏఈ తిరుపతి, పంచాయతీ కార్యదర్శి ఎలియా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తిరుపతి, కాంగ్రెస్ మండల నాయకులు మూల శంకర్ గౌడ్, కమిటీ అధ్యక్షులు, పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

చిట్యాల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన మహాలక్ష్మీ పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మేడారం మహా జాతర సందర్భంగా మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్ సెంటర్‌ను ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఆరు గ్యారంటీ పథకాలలో మహాలక్ష్మీ పథకాన్ని ప్రభుత్వం తొలుతా ప్రారంభించిందని చెప్పారు. ఈసదుపాయాన్ని జాతర సందర్భంగా సైతం అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి మహిళ సోదరిమణులు పథకాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు ఆర్టీసీ బస్సు సర్వీసులలో వెళ్లి తల్లు ఆశీస్సులను పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు ముకిరాల మధు వంశీ కృష్ణ, చిలుకల రాజ కొమురయ్య, గూట్ల తిరుపతి, కాట్రేవుల సాయిలు, కొక్కుల సదానందం, మాజీ పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, మూల శంకర్ గౌడ్, టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, చిలుముల రాజమౌళి, ఆకృతం మార్కండేయ, గడ్డం కొమురయ్య, పర్లపల్లి కుమార్, సుదర్శన్, నాయకులు, కార్యకర్తలు, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ముస్తాబయిన ముల్కనూర్ సమ్మక్క

**-మినీ మేడారంగా ప్రసిద్ధి**

**-40 ఏళ్ల క్రితమే కోయ**

**పూజారులతో ప్రతిష్ట**



*భీమదేవరపల్లి, ఫిబ్రవరి20, (ప్రభాతవార్త) :* ముల్కనూర్ సమ్మక్క ఆకర్షణీ రంగులతో ముస్తాబై జాతర సిద్ధంగా ఉన్నది. 40 ఏళ్ల క్రితం ఈ ప్రాంత ప్రజలు మేడారం వెళ్లలేని ఆర్థిక స్తోమత లేని భక్తుల కోసం మాజీ సర్పంచ్ అలిగిరెడ్డి రాజరెడ్డి గ్రామ పెద్దలతో సమావేశమై మేడారం పరిసర వడగపురం గ్రామానికి చెందిన కోయ పూజారి అయిన పడగ హనుమయ్య మేడారం వనదేవతలకు సమానమైన శక్తులు కలిగిన వన దేవతలను ప్రతిష్ఠింపబడి మినీ మేడారంగా ప్రసిద్ధిగాంచింది. 40 ఏళ్ల నుండి హైదరాబాద్ సిద్దిపేట్ జనగామ కరీంనగర్ జిల్లాల నుండే కాకుండా హుస్నాబాద్, హుజురాబాద్, జమ్మికుంట, ఎల్కతుర్తి, వేలేరు, అక్కన్నపేట మండలాల నుండి రెండు నుంచి ఐదు లక్షల భక్తులు ముల్కనూర్ సమ్మక్క జాతరకు మొక్కులు సమర్పించుకుంటారు. జాతర నిర్వాహకులు భక్తుల సౌకర్యం కోసం నీటి సౌకర్యం, విద్యుత్, శానిటరీ, వైద్యం, పర్యవేక్షణలో పోలీస్ బందోబస్తు, వాహనాల పార్కింగ్, గ్రామపంచాయతీ సిబ్బంది భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలిగించకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తారు. గతంలో కోరికలు కోరుకొని సకల సౌభాగ్యాలు పొంది మన దేవతలను దర్శించుకోవడం కోసం సుధీర ప్రాంతాల నుంచి భక్తులు సమ్మక్క సారమ్మ గద్దెల దర్శనార్థం ధర్మ దర్శనం, ప్రత్యేక దర్శనాల సౌకర్యం క్యూలైన్‌ల ద్వారా కల్పించడం రిగింది. జాతరకు వచ్చే పిల్లలకు ఆకర్షణీయమైన ఆట బొమ్మల దుకాణాలు, మిఠాయి దుకాణాలు, రంగుల రాట్నాలు జాతరలో ఆకర్షణీయంగా ఉంటుంది. ఈనెల బుధవారం 21న రోజున సరాలమ్మ వనం నుండి కోయి పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించి గద్దెకు వచ్చుట, గురువారం ఈనెల 22న సమ్మక వనం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి కోయల విన్యాసాలతో డప్పు చప్పులతో గద్దెకు చేరుకొని, అనంతరం శుక్రవారం ఈనెల 23న భక్తులు బంగారంతో మొక్కులు అప్పజెప్పిట ఆనవాయితీ జరిగి మరల వన దేవతలు వరముకు తిరిగి మార్చి 4న శనివారం వనదేవతలైన సమ్మక్క, సారలమ్మ డప్పు చప్పులతో, నృత్యాలతో వన ప్రవేశము చేరుకుంటారు. భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తున్నామని జాతర చైర్మన్ మాడుగుల వీరస్వామి తెలిపారు.




## జాతరలో ఉచిత వైద్య శిబిరం

*ఆత్మకూరు, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త)*



మండలంలోని అగ్రంపహాడ్ సమ్మక్క-సారలమ్మ జాతరలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ఆదవలో ఉన్న వారిని రక్తం అందించి ప్రాణాలు కాపాడడంతో పాటు, అవసరమైన సందర్భాల్లో ఉచిత వైద్య సేవలు చేయడంలో రెడ్‌క్రాస్ సొసైటి ముందు వరుసలో ఉంటుందని కొనియాడారు. అలాగే రెడ్ క్రాస్ సొసైటి చైర్మన్ పెసరు విజయచందర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటి ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలను విజయవంతం చేయడంలో సొసైటి సభ్యులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయడంతోనే సాధ్యమైందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణగౌడ్, కోశాధికారి బొమ్మగాని పాపిరెడ్డి, రాష్ట్ర పాలక వర్గ సభ్యులు శ్రీనివాస్‌రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు వేణుగోపాల్, సంధ్యారాణి, మండల అధికారులు పాల్గొన్నారు.

## వల్బాపూర్ పాఠశాల హెడ్మాస్టర్ గంగాధర్ మృతి బాధాకరం

**-ఉపాధ్యాయ బృందం**



*ఎల్కతుర్తి, ఫిబ్రవరి20, (ప్రభాతవార్త) :* ఎల్కతుర్తి మండలంలోని వల్బాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న గంగాధర్ ప్రధానోపా ధ్యాయులు అనారోగ్యంతో మృతి చెందగా గ్రామస్తులు మాజీ సర్పంచ్ రజిత మృతి చెందిన విషయంపై ఆరా తీశారు. గంగాధర్ మృతి బాధాకరమని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు దిబ్బంధంలో మునిగారు. గంగాధర్ గోపాల్పూర్ అక్కన్నపేట్ పాఠశాలలో హెచ్ఎంగా విధులను నిర్వర్తించగా ప్రమోషన్‌గా ఈ మధ్య వల్బాపూర్ పాఠశాలకు వచ్చినట్లు ఉపాధ్యాయ వర్గాలు తెలియజేశారు. వారి మృతి పట్ల మండల పాఠశాలల సిబ్బంది, సీఆర్‌పి, యాజమాన్యం, అధ్యాపక బృందం దిగ్భంధిలో మునిగారు.

## ఇసుక టిప్పర్ సీజ్

*భీమదేవరపల్లి, ఫిబ్రవరి20, (ప్రభాతవార్త) :* అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్లు వంగర ఎస్సై వెంకటేశ్వర్లు సీజ్ చేశారు. మంగళవారం వంగర ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం ముల్కనూర్ గ్రామానికి చెందిన కంది రాకేష్‌కు చెందిన టీఎస్ 12 యుడి 8343 నంబర్ గల టిప్పర్ అక్రమంగా ఏ విధమైన ప్రభుత్వ అనుమతులు లేకుండా దొంగతనంగా అక్రమ తీసుకు రవాణా చేస్తుండడంతో మంగళవారం ఉదయం ఏడు గంటలకు పట్టుకుని డ్రైవర్ దారంగుల శ్రీకాంత్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగిందని తెలిపారు.

## ఫైనాన్స్ చైర్మన్‌ను కలిసిన మహేందర్ రెడ్డి

*హసన్‌పర్తి, ఫిబ్రవరి20, (ప్రభాతవార్త) :*



స్టేట్ ఫైనాన్ష కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొద టిసారి హనుమకొండ జిల్లాకు వచ్చిన మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్యను హసన్ పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. హసన్‌పర్తి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగళ్ళపల్లి తిరుపతి, రాపల్లి శ్రీనాథ్, ఎస్సీ సెల్ జిల్లా కమిటీ జాయింట్ డైరెక్టర్ ప్రకాష్, డి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

**-కమీషనర్**

*నర్సంపేట, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త)*

మున్సిపల్ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని కమీషనర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కార్యాలయంలో పారిశుద్ధ్య విభాగం పనులపై సిబ్బంది హాజరు పట్టికలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని, పారిశుద్ధ్య పనులపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. అదేవిధంగా సిబ్బంది ఆరోగ్య రిత్య క్షేమంగా ఉండాలని తగిన సలహాలు సూచనలు ఇచ్చారు.

## అగ్రంపాడ్ జాతర ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

*ఆత్మకూరు, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త)*



ఆత్మకూరు మండలంలోని అగ్రంపాడ్ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను కలెక్టర్ సిక్తాపట్నాయక్ మంగళవారం పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తుల కోసం ఏర్పాటు చేసిన స్నాన ఘట్టాలను, పబ్లిక్ టాయిలెట్స్ పనులను పరిశీలించారు. అదేవిధంగా వెహికల్ పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి పోలీస్ శాఖ వారికి తగు ఏర్పాట్లు చేయవల్సిందిగా ఆదేశించారు. జాతరలో పూర్తి కాబడిన పనులను వివిధ శాఖలతో సమీక్షించారు. రెడ్ క్రాస్ హన్మకొండ జాతరలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యేతో పాటు కలెక్టర్ సందర్శించారు. పరకాల ఆర్డీవో శ్రీనివాస్, ఏసీపీ కిషోర్‌కుమార్, ఎంపిడివో శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ జగన్మోహన్‌రెడ్డి, ఆత్మకూరు సిఐ సంతోష్, ఈవో శేషగిరి పంచాయతీరాజ్ డీఈ లింగారెడ్డి ఎస్ఆర్ఎస్పీ డీ వేణుగోపాల్, ఎలక్ట్రిసిటీ ఏఈ రవికుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సతీష్, ఏపీవో రాజిరెడ్డి, పంఆయతీ కార్యదర్శి బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాభోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**

*పరకాల, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త)*



రాభోయే పార్లమెంట్ స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించే లక్ష్యంతో ప్రతి కార్యకర్త వ్యక్తిగత బేధాభిప్రాయాలు వీడి సమిష్టిగా కృషి చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల పట్టణ, పరకాల, నడికూడ మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతపై రాభోయే పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఎమ్మెల్యే చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు ఏదైనా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసే లక్ష్యంతో వ్యక్తిగత బేధాభిప్రాయాలు పక్కనపెట్టి నాయకులు సమిష్టిగా కృషి చేయాలని గత అసెంబ్లీ ఎన్నికలలో వచ్చిన ఫలితాల కంటే రెట్టింపు ఫలితాలు వచ్చే విధంగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని కోరారు. కష్టపడ్డ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఎంతటి వారైనా అవినీతికి పాల్పడితే సహించేది లేదని, కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు గౌరవం ఉంటుందని బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని గత అసెంబ్లీ ఎన్నికలలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన మెజార్టీ ప్రాతిపాదికన స్థానిక సంస్థలలో నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన అందించడం జరుగుతుందని ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను నూటికి నూరు శాతం నెరవేర్చడంతో పాటు ప్రజారంజక పాలన అందించి అన్ని వర్గాల ప్రజల ఆదరణ పొందడం జరుగుతుందని రాష్ట్రంలో బీఆర్ఎస్ పని అయిపోయిందని బిజెపి మనకు పోటి కానే కాదని వచ్చే పార్లమెంట్ ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలలో ఆయా పార్టీలను ప్రజలు బొందపెట్టడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుంచి సిఎస్ఐ మిషనరీ సంబరాలు

*పరకాల, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త)*

సిఎస్ఐ మిషనరీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నేటి నుంచి వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సిఎస్ఐ చర్చి ఫాదర్ ప్రత్యూష్ బాబుకురియన్ తెలిపారు. ఈ మేరకు రేపటి నుంచి జరిగే కార్యక్రమాలకు సిఎస్ఐ చర్చి మైదానంలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. 1916లో కేరళ రాష్ట్రంలో చర్చి మిషన్ సొసైటి ప్రారంభమైందని చర్చి మిషన్ సొసైటి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశంలో ఆయా రాష్ట్రాలకు చెందిన చర్చి ఫాదర్లు రానున్నట్లు తెలిపారు. బుధవారం గురువారం సాయంత్రం 4గంటలకు ఉజ్జీవ సభలు, శుక్రవారం సీఎస్ఐ ప్రాంగణంలో నూతన దేవాలయ ప్రతిష్టాపన, సంస్కృతిక కార్యక్రమాలు ఆధ్యాత్మిక సందేశం, శనివారం ఉదయం 11 గంటలకు అంబేద్కర్ సెంటర్ నుండి సీఎస్ఐ చర్చి కాంపౌండ్ కొరకు ర్యాలీ సాయంత్రం 4గంటలకు ముగింపు సమావేశం ఉంటుందని తెలిపారు.

# సీతక్క పై అసత్య అభియోగాలు సరికాదు

### మంత్రి పరువు తీయాలని చూస్తే సహించం

### బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి

### వెంకటాపూర్ వర్కింగ్ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్



*వెంకటాపూర్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :*

మంత్రి సీతక్కపై నిరాధారమైన విమర్శలు చేయడం సరికాదని ములుగు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, వెంకటాపూర్ వర్కింగ్ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్ అన్నారు. సమాజ సేవే హితంగా పేదల కోసం పనిచేస్తున్న సీతక్కపై అక్కసుతో ఎలాంటి ఆధారాలు లేనప్పటికీ తప్పుడు అభియోగాలు చేస్తున్నారని వారు ఆవేదన చెందారు. ఎటువంటి ఆధారం లేకుండా అక్రమ ఇసుక రవాణ తరలించడంలో ప్రధాన పాత్ర సీతక్క పీఏ సుజిత్ రెడ్డి అనడం వాళ్ల వక్ర బుద్ధికి నిదర్శనమని అన్నారు. వందల కోట్లు ఖర్చు పెట్టి బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యేను గెలిపించుకుని అక్రమంగా ఇసుక, ఎర్రమట్టి మైనింగ్ చేద్దామనుకున్న బిఆర్ఎస్ నాయకులకు సీతక్క గెలిచి మంత్రి కావడం జీర్ణించుకోవడం లేదని తెలిపారు. ఇసుక లారీల విషయంలో సుజిత్ రెడ్డి పాత్ర ఎమిటో స్పష్టమైన అవగాహన లేకుండా నిందలు వేస్తున్నారని, దమ్ముంటే ఋజువులతో నిరూపించాలని వారు సవాలు విసరారు. మంత్రి సీతక్క గత ఇరవై ఏండ్ల నుండి ఎటువంటి అవినీతి మచ్చ లేని నాయకురాలని పేర్కొన్నారు. బిఆర్ఎస్ నాయకులు పదేళ్లు ఇసుక దోపిడి చేశారని, అలాగే మైనింగ్ లో అన్ని వ్యవస్థల్లో అక్రమాలకు పాల్పడ్డారని భగవాన్ రెడ్డి, బండి శ్రీనివాస్ తెలిపారు. సీతక్కపై నిరాధారమైన ఆరోపణలు చేసిన వారిని గుర్తించి చట్టరీత్య చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## రామప్ప విఐపి పార్కింగ్‌లో దుమ్ము పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు

*వెంకటాపూర్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :*

రామప్ప దేవాయలం వద్ద ఏర్పాటు చేసిన విఐపి పార్కింగ్ స్థలంలో దుమ్ము రేగకుండా గ్రామపంచాయతీ అధికారులు చర్యలు తీసుకోక పోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దుమ్ము రేగడంతో మేడారం తిరుగు ప్రయాణంలో రామప్పకు భక్తులు రోగాల బారిన పడే అవకాశం ఉందని అయినా గ్రామపంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.



# శ్రీ వెంకటేశ్వర స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు

*పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*





గ్రేటర్ వరంగల్ మహానగరంలో ప్రముఖ ప్రసిద్ది గాంచిన గీతాభవనంలో భీష్మ ఏకాదశి సందర్భంగా మంగళవారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికఇ పంచామృతాలతో అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గీత మందిర్ ఆలయ అర్చకులు వేద పండితుల నేతృత్వంలో భక్త బృందం వారు శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామనుజ చిన్న జీయర్ స్వామి వారి అజ్ఞానుసారం సమతా దీక్ష సమతా యాత్రలో భాగంగా మంగళవారం వరంగల్ నగరపుర వీధుల్లో గీతా ప్రచారక పరిషత్ గీతాభవనం వికాస తరంగిణి వారి ఆధ్వర్యంలో నగర సంకీర్తన సమతా దీక్ష సమతా యాత్రలో భగవద్రామానుజా చార్య స్వామి వారి సమక్షంలో వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, గీతా ప్రచారక పరిషత్ కమిటీ సభ్యులు, భక్త బృందంతో కలిసి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఔదార్యాన్ని చాటిన గోల్డెన్ ఓక్ పాఠశాల విద్యార్థులు

*కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :*

వివక్షత, తారతమ్యం లేకుండా ప్రజలందరికి సమన్యాయం జరగాలని ఐక్యరాజ్య సమితి పిలుపు మేరకు మంగళవారం ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శివనగర్‌లోని గోల్డెన్ ఓక్ స్కూల్ పాఠశాల చైర్మన్ గంటా రవికుమార్ సూచన మేరకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్తులు రంగ శాంపేటలోని ఎలగందుల అమృత స్మారక వృద్ధాశ్రమాన్ని సంద ర్శించి వృద్దులతో మమేకమై వృద్ధాప్యంలో వారియొక్క మనోభావాలను అడిగి తెలుసుకుని వారికి బియ్యం, కిరాణ సామాగ్రిని విరాళంగా అందించి వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి తమ ఔదర్యాన్ని చాటారు. ప్రపంచ సామాజిక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు సామాజిక న్యాయం, పేదరికం పేదలకు సహాయం చేయడానికి నిధులు సేకరించడం, వృద్ధాప్యంలో వృద్ధులు అనుభవించే సమస్యలు, సామాజిక న్యాయం యొక్క ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం గుర్తించి పేదరికం, లింగసమానత్వం, నిరుద్యోగం, మానవహక్కులు, సామాజిక రక్షణ వంటి అనేక సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నించడం అంతర్జాతీయంగా వివిధ దేశాల మధ్య స్నేహబాంధవ్యాలు ఏర్పాటు చేయడం, సామరస్య వాతావరణం సాధించడం, వివిధ దేశాల మధ్య సమాన ప్రాతిపదికపై సంబంధాలు నెలకొల్పడం విలువలు, స్వేచ్ఛ, వ్యక్తి గౌరవం, భద్రత, ఆర్థిక సామాజిక పురోభివృద్ధి వంటి ప్రాథమిక అంశాల విషయంలో ఎటువంటి వివక్షత పాటించకుండా సామాజిక న్యాయం అమలయ్యేలా చూడడం దేశంలోని ప్రతీ ఒక్కరి బాధ్యత అన్నారు. దీనికొరకు ప్రతీ ఒక్కరు సహకరించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ మనోహర్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## అన్ని బస్సులు మేడారానికి వేస్తేవేరే ప్రాంతాలకు వెళ్లేది ఎలా

### హన్మకొండ బస్టాండ్‌లో ఎదురుచూపులు

### వేరే ప్రాంతాలకు వెళ్లేందుకు బస్సులు వేయాలి

**బిఎస్‌పి ములుగు జిల్లా అధ్యక్షులు భూక్య జంపయ్య**

*ములుగు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :*



అన్ని బస్సులు మేడారానికే వేస్తే ఇతర ప్రాంతాలకు వేళ్లేందుకు ప్రయాణీకులు ఇబ్బందులు పడు తున్నారని ములుగు నియోజకవర్గ బిఎస్‌పి ఇంచార్జీ భూక్య జంపన్న అన్నారు. హన్మకొండ, ములుగు బస్టాండ్‌లలో ప్రయాణీకులువేరేప్రాంతాలకు వెళ్లేందుకు బస్సులు లేక నానా అవస్తలు పడుతున్నారని ఆయన తెలిపారు. మేడారం జాతరను పురస్కరించుకొని అధిక టికెట్ ధరతో దోపిడి చేస్తున్నారని ఆయన అన్నారు. రాత్రి 9 గంటల తరువాత ములుగు కు వెళ్లేందుకు బస్సులు దొరకడం లేదని ఆయన ఆవేదన చెందారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఆర్టీసీ అధికారులు స్పందించి బస్సులు సరిపడా వేయాలని ఆయన కోరారు.

## రామప్పలో అడిషనల్ కలెక్టర్ పూజలు

*వెంకటాపూర్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :*



ప్రపంచ ప్రఖ్యాతి చెంది యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని ములుగు అడిషనల్ కలెక్టర్ డి. వేణు గోపాల్ మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ పూజారులు ఆయనకు స్వాగతం పలికి రామలింగేశ్వరుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మతిస్థిమితం లేని మహిళా అప్పగింత

*ఐనవోలు,ఫిబ్రవరి20,ప్రభాతవార్త*



మతిస్థిమితం లేని ఓ మహిళను పోలీసులు ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ముల్కలగూడెం గ్రామంలో ఓ మహిళ సంచరిస్తుండగా గ్రామస్తుల సమాచారం మేరకు ఎస్సై గైకడి అనికుమార్ ఆదేశాలనుసారం కానిస్టేబుల్ గూడురు రాకేష్ సంఘటన స్థలానికి చేరుకుని మతిస్థిమితం లేకుండా ఉండడాన్ని గుర్తించారు. ఆమెస్వస్థలం ఖిలావరంగల్ పడమర కోటకు చెందిన మేకల ఏలిషాగా గుర్తించి ఆమె కుమారుడు మేకల పవన్‌కు సమాచారమిచ్చి గ్రామస్తుల సమక్షంలో ఆమెను అప్పగించారు. దీంతో ముల్కలగూడెం గ్రామస్తులు పోలీసుల పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# అడ్డు అదుపు లేని అమ్మకాలు..!

**-నిద్రమత్తులో నిఘావర్గాల వ్యవహారం**
**-ఇష్టారాజ్యంగా బెల్లం, మత్తు దింపుతున్న లిక్కర్ దందా**
**-కేటుగాళ్ళుగా మారి సిండికేట్ అయిన వ్యాపారులు**
**-జాతరను అదునుగా చేసుకుని సాగుతున్న అక్రమ అమ్మకాలు**
**-నిఘా వర్గాల నియంత్రణ లేకుండా పోయిందని ఆరోపణలు**

*మేడారం, ప్రభాతవార్త :*

ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకున్న కొందరు వ్యక్తులు దళారుల అవతారం ఎత్తి లిక్కర్‌ను, బెల్లాన్ని, గుడుంబాను, అడ్డు అదుపు లేకుండా అమ్మకాలు చేస్తున్నారు. మేడారం జాతరను అదునుగా చేసుకుని జాతరకు ముందే 15 రోజులుగా కావాల్సిన సరుకునంతా జాతర పరిసరాలలో దింపుకున్నారు. ఈ వ్యవహారం అంతా బహిర్గతం అయ్యి వెలుగులో నడుస్తుంది. అయినప్పటికి నిఘా వర్గాలు పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారే ఆరోపణలు వస్తున్నాయి.



నిద్రమత్తులో ఉన్నారని, నిఘా వర్గాల వ్యవహారంపై సర్వత్రా దుమ్మెత్తి పోస్తున్నారు. అంతే కాకుండా జాతర ప్రాంగణ ప్రాంతాలలో బెల్లం షాపులు, ఇష్టారాజ్యంగా వెలిశాయి. రూ.55లు 1 కేజీ ఉన్న ధర ఉన్న బెల్లం, రూ.65 నుండి రూ.100ల వరకు అమ్మకాలు చేస్తున్నారు. దేవతలకు కోరిన కోరికలు తీర్చినందుకు మొక్కులు సమర్పించుటకు వచ్చిన భక్తులు బెల్లాన్ని కొనుగోలు చేయాలంటే గుండెలు బాధుకుంటున్నారు. ఎక్కడా లేని రేట్లు చెప్పడంతో బెల్లం కొనుగోలు చేసేందుకు వెనకడుగు వేస్తున్నారు. దేవతలకు సమర్పించిన మొక్కుల కోసం చిన్న బెల్లం ముద్దను కొనుగోలు చేసి తలపై పెట్టుకుని గద్దెలపై సమర్పించు కుంటు న్నారు. చిన్న బెల్లం ముద్ద సైతం రూ.65లు అని ధరలు చెప్తున్నారు. ఆకాశాన్ని అంటే విధంగా బెల్లం ధరలు ఉన్నాయని, భక్తులు గగ్గోలు పెడుతున్నారు. ఇదిలా ఉండగా లిక్కర్ దందాను యద్దేశ్చగా సాగిస్తున్నారు. రుషి, పషి లేని మద్యాన్ని జాతరలో దింపారు. భక్తుల అమాయ కత్వాన్ని ఆసరాగా చేసుకున్న



వ్యాపారులు కల్తీ లిక్కర్‌ను భారీ ఎత్తున డంప్ చేశారు. ఇది ఒక రకంగా ఉండగా 15 రోజులుగా ఇలాంటి వ్యాపారం జోరుగా సాగుతుంది. జాతరలో మద్యం అమ్ముకునేందుకు లైసెన్స్ పొందిన వ్యాపారులు లారీల్లో మద్యాన్ని తీసుకు వచ్చారు. మండల కేంద్రమైన తాడ్వాయిలోనే నాలుగు రోజులుగా మగ్గుతున్నాయి. అక్రమ మద్యాన్ని అమ్ముతున్న వ్యాపారులు సిండికేట్‌గా చేసుకుని మూడు పువ్వులు, ఆరు కాయలుగా అధిక ధరలకు అమ్మకాలు చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. నిఘా వర్గాలు జాతరలో ఉన్నప్పటికి నియంత్రణ లేకుండా పోయిందనే విమర్శలు వస్తున్నాయి.

## ఏటూరునాగారం వార్త



మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

# ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

*ఐనవోలు,ఫిబ్రవరి20,ప్రభాతవార్త*

అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను మంగళవారం పట్టుకున్నట్లు ఎస్సై గైకడి అనిల్‌కుమార్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం కునూరు ఆకేరు వాగు నుండి అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను వనమాలకనపర్తి గ్రామ శివారులో పట్టుకుని పీఎస్‌కు తరలించినట్లు తెలిపారు.ఈ మేరకు డ్రైవర్లు, యజమానులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.




# వనమంతా జనమే...

**మొదటి పేజీ తరువాయి :**

సారమ్మలను దర్శించుకునేందుకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మేడారంలో జరుగు జన జాతర నేటి నుండి ప్రారంభం కానుంది. ఇప్పటికే వనమంతా జనంతో నిండిపోయింది. తెలంగాణ రాష్ట్రమే కాకుండా మహారాష్ట్ర ఛత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి భక్తులు లక్షలాదిగా వన దేవతలను దర్శించుకోవడానికి గత నెల రోజులుగా భక్తులతో కిక్కిరిస్తుంది. చారిత్రాత్మకమైన ఘట్టం నేటి నుండే ప్రారంభం కానున్న నేపథ్యంలో వనం నుండి మేడారం గద్దెలపైకి నేడు సమ్మక్క రేపు సారలమ్మలను ఆదివాసి కుల గిరిజన సాంప్రదాయలతో పూజారులు అటవి నుండి గద్దెలపైకి తీసుకురానున్నారు. భారీ బందోబస్తుల మధ్య తెలంగాణ రాష్ట్ర పోలీసుల గౌరవ వందనాలతో అడవిలోని చిలుకమ్మల గట్టు నుండి పోలీసులు గాలిలో కాల్పులు జరిపి పూజారుల పూజలతో డప్పుచప్పుళ్ళ, శివసత్తుల సాంప్రదాయాల నృత్యాలతో గద్దెలపైకి రానున్నారు. నేడు, రేపు గద్దెలపైకి వచ్చిన అనంతరం భక్తులు తమ మొక్కులు తీర్చుకోనున్నారు.

**-నిలువెత్తు బంగారమే తల్లులకు ప్రధాన మొక్కు....**

కాగా ప్రతి రెండు సంవత్సరాల ఒకసారి జరిగే మేడారం జాతరకు భక్తులు తమ నిలువెత్తు బంగారాన్ని సమర్పించుకుంటారు. నిలువెత్తు బంగారం అనగా బెల్లం కొబ్బరికాయలతో అమ్మవారి గద్దెలపై ఉంచి తమ కోర్కెలను తీర్చాలని తల్లులను సందర్శించి మొక్కులు సమర్పించుకుంటారు. గతకంటే ఈ ఏడు కోటికి పైగా భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే కోటికి పైగా భక్తులు మొక్కులు చెల్లించుకున్నట్లుగా అధికార వర్గాలు తెలిపాయి.

**-మంత్రి సీతక్క పర్యవేక్షణలో సకల ఏర్పాట్లు.....**

కాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేడారం జాతరను ప్రతిష్టాత్మకంగా తీసుకొని భక్తులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పర్యవేక్షణలో ములుగు కలెక్టర్ సీపీ, పలు శాఖల ఉన్నతాధికారులు గత కొన్ని రోజులుగా జాతరలో మకం వేసి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టాక ఈ మేడారం జాతర రావడం సీఎం, మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు జాతర ఏర్పాట్లపై ఫోకస్‌పెట్టి ఉన్నతాధికారులతో రివ్యూలు నిర్వహిస్తున్నారు.

**జాతరకు అన్నీ ఏర్పాట్లు పూర్తి....**

రాష్ట్ర ప్రభుత్వం మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరను గిరిజన సాంప్రదాయాల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లలో పూర్తి చేసింది. భక్తులకు ఎటువంటి లోటుపాట్లు జరగద్దనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి 105 కోట్ల నిధులను మంజూరు చేశారు. తెలంగాణలో మహాకుంభమేళగా ప్రసిద్ధి గాంచిన అతిపెద్ద గిరిజన జాతర రెండేళ్లకోసారి మాఘ మాసంలో నాలుగు రోజుల పాటు జరుగుతుంది. ఈ జాతరకు రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి సైతం భక్తులు తండోపతండాలుగా తరలివస్తారు. ప్రతి ఏడాది భక్తుల తాకిడి పెరుగుతూనే ఉంది. ఇప్పటికే 58 లక్షలకు పైగా భక్తులు తల్లులను దర్శించు కున్నారు. ఈ ఏడాది సుమారు రెండు కోట్ల మంది తల్లులను దర్శించుకోనున్నట్లు ప్రాథమిక అంచనా వేశారు. భక్తుల తాకిడికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసింది. మేడారంలో తాత్కాళిక ఏర్పాట్లతో పాటు ఏడాది శాశ్వత ఏర్పాట్లపైన ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే భక్తులకు వివిధ శాఖల ద్వారా నివాసానికి ఉన్న షెడ్లతో పాటు అనదంగా షెడ్ల నిర్మాణం చేశారు. వరంగల్ నుండి మేడారం మార్గంలో మూడు షెడ్లు ఒక్కోటి 1.65 కోట్లతో నిర్మాణం చేపట్టారు. మేడారంలో తల్లులు గద్దెలకు చేరడానికి ముందు రోజు నుండి తిరిగి వనంలోకి వెళ్లే వరకు భక్తులు నాలుగు రోజుల పాటు గుడారాలు వేసుకొని అమ్మవార్ల సన్నిధిలో ఉండడం ఎప్పటి నుండో వస్తున్న ఆనవాయితీ. ఈ మేరకు గూడాలతో భక్తులు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం జిల్లా యంత్రాంగం ముందు చూపుతో మేడారంలో భక్తులు ఉండేందుకు నివాసానికి ఏర్పాట్లు చేశారు. భక్తులకు సజావు



దర్శనమే లక్ష్యంగా జిల్లా, రాష్ట్ర యంత్రంగాలు ప్రత్యేక దృష్టి సారించి పక్కా ప్రణాళికతో జాతరకు ముందే అన్ని పనులు పూర్తి చేసి సిద్ధం చేశారు. జాతరకు ముందు ఏర్పాట్లను పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రత్యేక శ్రద్ధతో పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన సూచనలు చేస్తూ పనులు పూర్తి చేశారు. ఉన్నతాధికారులు పలుమార్లు క్షేత్రస్థాయిలో పర్యటించి పనులు పర్యవేక్షించారు. రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ బీసీ సంక్షేమ శాఖ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా మేడారం పర్యటించి పనులను పరిశీలించడం ద్వారా ప్రభుత్వం జాతరకు ఇచ్చిన ప్రాముఖ్యత స్పష్టం అవుతోంది. మొత్తంగా భక్తులకు అసౌకర్యం కలగకుండా జాతరను విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయం పనులు పూర్తి చేశారు.

**జాతర నిరంతరం నిఘా....**

జాతర మొత్తంలో 300 ఎల్ఈడి స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు. జాతర నిర్వాహణను పర్యవేక్షించేందుకై 300 సిసి కెమెరాలు, డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేసి సెంట్రల్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షిస్తున్నారు. భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా మెరుగైన సేవలు అందించేందుకు ఆలయ పరిసర ప్రాంతాలను 10 జోన్లు, 38 సెక్టార్లు, 60 సబ్ సెక్టార్లుగా విభజించి సెక్టార్ల వారిగా అధికారులు సిబ్బందిని నియమించారు. సెక్టోరల్ అధికారులకు ఇచ్చిన వాకిటాకి ద్వారా వివరాలు తెలుసుకుంటూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్క రిస్తున్నారు. దాదాపు 16వేల మంది ఉద్యోగులు మేడారం విదులు నిర్వహిస్తున్నారు.

**రవాణా శాఖ....**

భక్తుల రవాణాకు ఆర్టీసి ద్వారా 6000 బస్సులను ఏర్పాటు చేశారు. ప్రభుత్వం రవాణా సౌకర్యాలు కల్పించేందుకు రెండు కోట్ల 25లక్షల నిధులు మంజూరి చేసింది. తాత్కళిక బస్టాండ్ ఏర్పాటు చేసి సీసీ కెమెరాల, టికెట్ బుకింగ్ కౌంటర్లు, లైటింగ్, రైలింగ్, త్రాగునీటి సౌకర్యం తదితర ఏర్పాట్లు చేసి రవాణాకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టారు.



**ఆర్‌డబ్ల్యూఎస్...**

ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ద్వారా 13 కోట్ల 50లక్షలతో పనులు చేపట్టారు. 17 ఇన్‌ఫిల్టరేషన్ వెల్స్, 495 ప్రాంతాలలో 5వేల ట్యాప్స్ ఏర్పాటు చేశారు. విద్యుత్ అంతరాయం కలగకుండా 40 జనరేటర్లు ఏర్పాటు చేశారు. అదేవిధంగా 8400 తాత్కళిక మరుగుదొడ్లు, 500ల ప్రాంతాలలో ఏర్పాట్లు చేశారు. 7 ఓవర్ హెడ్ ట్యాంకులు ఏర్పాటు చేసి త్రాగునీరు అందిస్తున్నారు. మరుగుదొడ్లు ఎప్పటికిప్పుడు శుభ్రం చేసేందుకు 300 సిబ్బందిని నియమించారు.

**పంచాయతీరాజ్....**

జాతరకు లక్షల సంఖ్యలో భక్తులు వస్తున్న నేపథ్యంలో పారిశుద్ధ్యం ఇక్కడ పెద్ద సవాలు, పారిశుద్ధ్యంపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. పారిశుద్ధ్య నిర్వాహణకు 4వేల కార్మికులను ఏర్పాటు చేసింది. పారిశుద్ధ్య నిర్వాహణకు మేడారంకు ఆవల డంపింగ్ యార్డులు, మేడారం పరిసర ప్రాంతాల్లో 300 మినీ డంపింగ్ యార్డులు ఏర్పాట్లు చేశారు. పారిశుద్ధ్య కార్మికులతో గద్దెల వద్ద పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

**విద్యుత్ శాఖ....**

మేడారం జాతరలో నిరంతరం విద్యుత్ సరఫరాకు మూడు కోట్ల 97 లక్షల రూపాయలతో పనులు చేపట్టారు. నూతనంగా 210 ట్రాన్స్ఫార్మర్ల విద్యుత్‌శాఖ ప్రత్యేకంగా ఏర్పాటు చేసి నిరంతరం విద్యుత్ అందిస్తోంది.

**వైద్య శాఖ....**

భక్తుల ఆరోగ్య పరిరక్షణకు వైద్య ఆరోగ్య శాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది. మేడారం కళ్యాణ మండపంలో కోటి రూపాయలతో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేసి 25మంది వైద్యులు, అలాగే 120మంది వైద్యాధికారులు, 857 పారామెడికల్ సిబ్బందిని నియమించారు. అదేవిధంగా మేడారం పరిసర గ్రామాల్లో 75వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచారు. అంతేకాకుండా క్యూలైన్ల వద్ద మినీ క్యాంపులు ఏర్పాటు చేశారు. తాడ్వాయిలో పది పడకలు, పస్రాలో ఐదు పడకల ఆసుపత్రులతో పాటు 11 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను భలోపేతం చేశారు. జాతరలో ప్రత్యేకంగా 30 మొబైల్ అంబులెన్స్‌లను ఏర్పాటు చేశారు.

పోలీస్ శాఖ మేడారంలో శాంతి భద్రతల పరిరక్షణకు జాతరలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ పకడ్బంధీగా చర్యలు చేపట్టింది. 12వేల పోలీస్ సిబ్బందితో 300 సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో జాతర పరిసర ప్రాంతాల్లో 33 పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

# నేడే మహాఘట్టం

# దేవతలు ఆగమనం



జనగామ వార్త



# బంజారాల ధీరత్వానికి మూలం సేవాలాల్ మహారాజ్

**-ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

*జనగామ టౌన్, ఫిబ్రవరి20 (ప్రభాతవార్త) :* బంజారాల ధీరత్వానికి మూలమే సేవాలాల్ మహారాజ్ అని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే అధికారికంగా నిర్వహించబడిన సంత్‌సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి కార్యక్రమం స్థానిక ఎస్ఎంఆర్ గార్డెల్ లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బాలబ్రహ్మచారి సేవలాల్ దేశం



లోని అసంఘటిత బంజారాలను ఐక్యం చేయడంలో ప్రధాన భూమిక పోషించారని, ఈనాటి బంజారాల ధీరత్వాన్ని నూరిపోసిందే సేవాలాల్ అని తెలియచేశారు. శాంతి సమైక్యత, అహింస వంటి విషయాలు తెలియచేస్తూ బంజారాల ఎదుగుదలకు ఎంతో కృషిచేస్తానని, వచ్చే సంవత్సరం సవాలాలన జయంతి మన బంజార భవన్‌లో జరుపుకుందామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షతగా స్థానిక కౌన్సిలర్ వాంకుడోతు అనిత వహించగా కన్వీనర్‌గా వినోద్‌కుమార్, అతిథులుగా జిల్లా చైర్‌పర్సన్, మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, జడ్పీటీసీ, ఎంపీటీసీ, కౌన్సిలర్లు, విద్యార్థి యూనియన్ నాయకులు, బంజార నాయకులైన లక్ష్మణ్‌నాయక్, వాసు, నాగేంద్రన, చందునాయక్, ధర్మ భిక్షం, రవి, లచ్చిరాం, సురేష్, శంకర్, దేవి మంగమ్మ, బుజ్జమ్మ, జ్యోతి సరస్వతి విమల పాల్గొన్నారు.

## కొమ్మూరిని కలిసిన ఏసీపీ దామోదర్‌రెడ్డి

*ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :*



జనగామ కాంగ్రెస్‌పార్టీ డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడిని ఏసీపీ దామోదర్‌రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందచేశారు. జనగామ ప్రాంత ఏసీపీగా పదవీబాధ్యతలు తీసుకున్న అనంతరం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని ఏసీపీ దామోదర్‌రెడ్డి కలిసారు. ఈసందర్భంగా వారు ఇరువురు కూడా జనగామ ప్రాంత శాంతి భద్రతల గురించి కొద్దిసేపు చర్చించుకున్నట్లు తెలిపారు.

## సమ్మక్క సారలమ్మ జాతర పనుల పరిశీలన

*తరిగొప్పుల, ఫిబ్రవరి20 (ప్రభాతవార్త) :*



మండలకేంద్రంలోని బొత్తలపర్రె బొంతగట్టు నాగారం గ్రామాల మధ్యన గల ఏడు పోచమ్మల గుడివద్ద వెలసిన సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను కమిటీ చైర్మన్ సభావట్ రాజు, పంచాయతీ కార్యదర్శులు మంగళవారం సందర్శించారు. ఈసందర్భంగా చైర్మన్ రాజు మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులు స్నానాలు చేసుకొనుటకు వీలుగా కనీస సౌకర్యాలు, మరుగుదొడ్లు, క్లీనింగ్, తాగునీరు అన్ని ఏర్పాట్లు చేశామని, హన్మకొండ, హుస్నాబాద్, జనగామ నుంచి జాతరకు బస్సు సౌకర్యాలు ఉన్నాయని, దాదాపు 50వేల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ వైస్‌చైర్మన్ నామ్ శ్రీనివాస్, ఎంపీవో మిస్బా అలం, పంచాయతీ కార్యదర్శులు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

*పాలకుర్తి, ఫిబ్రవరి20 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండల కేంద్రంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మండలకేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను పాలకుర్తి రెండవ ఎస్ఐ లింగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. మేడారం జాతరలో భక్తులు పాటించాల్సిన పరిశుభ్రత, అపరిశుభ్రతతో ప్రజలకు కలిగే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షులు వీరమనేని సోమేశ్వరరావు, బజ్జూరి వేణుగోపాల్, పన్నీరు సారంగపాణి, అబ్బాస్ అలీ, తాళ్లపల్లి ఉప్పలయ్య, చిదురాల మహేందర్, కార్యదర్శి జోడు యాకన్న, కోశాధికారి గజ్జి సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

## ఎస్ఐ శ్వేతకు శుభాకాంక్షలు తెలిపిన రియల్ ఎస్టేట్ కంపెనీ

*తరిగొప్పుల, ఫిబ్రవరి20 ప్రభాతవార్త*



మండలానికి నూతనంగా వచ్చిన ఎస్ఐ అయ్యల శ్వేతను ఎన్‌కెవిస్ రియల్ ఎస్టేట్ కంపెనీ సీఈవో డాక్టర్ నగేష్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా ఎస్ఐ శ్వేత మాట్లాడుతూ సమస్యల పరిష్కారాలకు శాంతియుత వాతావరణానికి మండల ప్రజలకు అందుబాటులో ఉంటానని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కంపెనీ డైరెక్టర్లు కేశోజు కరుణాకర్, శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖేలో ఇండియా సెంటర్ ప్రారంభోత్సవం

*పాలకుర్తి, ఫిబ్రవరి20 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం జనగామ జిల్లా యువజన క్రీడల శాఖ కార్యాలయం జిల్లాస్థాయి ఖేలో ఇండియా సెంటర్ ప్రారంభోత్సవం చైర్మన్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ హైదరాబాద్ అనుమతితో జనగామ జిల్లాలో నూతనంగా కబడ్డీ క్రీడకు గాను జిల్లాస్థాయి ఖేలో ఇండియా సెంటర్‌ను స్థానిక పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామంలో మంగళవారం జిల్లా యువజన క్రీడలశాఖ అధికారి ఆదేశానుసారం కబడ్డీ అకాడమీ ప్రారంభించారు. ఖేలో ఇండియా సెంటర్ కోచ్ ఒరుగంటి సురేష్ నేషనల్ కబడ్డీ ప్లేయర్ ఉదయం సాయంత్రం వేళలో నిర్వహించబడుతుందని, ఆసక్తి ఉన్న క్రీడాకారులు తమ అకాడమీలో పేరు నమోదు చేసుకోవాల్సిందిగా, కోచ్‌ను 7661095550 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో సభ అధ్యక్షురాలు పాఠశాల హెచ్ఎం మేరియా జాతృత, ఎస్ఐ లింగారెడ్డి, మహాత్మా స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు గంట రవీందర్, మండల నోడల్ ఆఫీసర్ పోతుగంటి నర్సయ్య, ఎంపీటీసీ పుస్కూరి కళింగరావు, మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్, దొంతమల్ల గణేష్, ఎస్ఎం సీతాజా, పీఈటీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మూరి పిచ్చికూతలు మానుకోవాలి

*బచ్చన్నపేట, ఫిబ్రవరి20 (ప్రభాతవార్త) :* అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవిచూసిన జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మతిభ్రమించి పిచ్చికూతలు కూస్తు పల్లా బోగస్ ఓట్లతో గెలిచినట్లు ఇష్టం వచ్చినట్లు వాగితే చూస్తూ ఊరుకోమని బచ్చన్నపేట బీఆర్ఎస్‌పార్టీ యూత్ మండల అధ్యక్షుడు వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలలో గెలుపు ఓటములు సహజమని, ఓటమిని జీర్ణించుకోలేక మతిభ్రమించి కొన్ని రోజుల నుంచి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి దొంగ ఓట్లతో గెలిచాడని కామెంట్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజల ఆదరణతో ప్రజల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే పల్లాపై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదన్నారు.

## ఆర్‌టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

*రఘునాథపల్లి, ఫిబ్రవరి20 (ప్రభాతవార్త) :*



ప్రయాణీకుల సౌకర్యం కోసం ఆర్‌టీసీ ప్రవేశపె డుతున్న పలు సేవలను సద్వినియోగం చేసుకో వాలని జిల్లా జడ్పీటీసీల ఫోరం అధ్యక్షుడు బొల్లం అజయ్, ఎంపీపీ మేకల వరలక్ష్మీ, తాజీమాజీ సర్పంచ్ పోకల శివకుమార్ అన్నారు. మండలకేంద్రంలోని స్థానిక బస్టాండ్‌లో జనగామ డిపో మేనేజర్ జోత్స్న మేడారం వెళ్లే భక్తులకోసం మంగళవారం బస్సు సర్వీసులను అందుబాటులో ఉంచారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని మేడారం బయలుదేరే బస్సులను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో కూడా రఘునాథపల్లి నుంచి మేడారం వెళ్లేందుకు బస్సులను ఏర్పాటు చేశారని, ఈ సంవత్సరం కూడా మేడారంకు వెళ్లేందుకు బస్సులు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు ఆర్‌టీసీ సేవలను వినియోగించుకుంటు సురక్షిత ప్రయాణం చేయాలని సూచించారు. కార్యక్రమంలో యాదరాములు, భిక్షపతినాయక్, జాలయ్య, సోమేశ్వర్, కోళ్లరవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కులంపేరుతో దూషించిన వ్యక్తులపై కేసునమోదు

*రఘునాథపల్లి, ఫిబ్రవరి20 (ప్రభాతవార్త) :* కులం పేరుతో దూషించిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రఘుపతి తెలిపారు. మండలంలోని కోమల గ్రామానికి చెందిన మేకల నరేందర్, ఖిలాషాపురంలో గాదె మల్లికాంబవద్ద రెండు ఎకరాల 20గుంటల వ్యవసాయభూమి కొనుగోలు చేశాడు. ఇది జీర్ణించుకోలేని పక్క రైతులు జిట్టె కొమురయ్య, జిట్ట శోభ, జిట్టరాజు, కంబాల సాంబరాజు కులం పేరుతో దూషిస్తూ మాపక్కన ఉన్న భూమిని ఎలా కొంటావని రాళ్లతో దాడిచేశారని అంతేగాకుండా సుమారు 20కడీలు ధ్వంసం చేశారని తెలిపారు. ఈమేరకు బాధితుడు నరేందర్ ఇచ్చిన పిర్యాదు మేరకు వారిపై కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# దొంగ ఓట్లతో గెలిచిన పల్లాకు మాట్లాడే అర్హతలేదు..!

**-జనగామ అభివృద్ధికోసం**

**రూ.25కోట్ల నిధులు మంజూరు**

**-పార్టీ కార్యకర్తలే సర్వస్వం**

**- డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :* అనురాగ్ విద్యాసంస్థల్లోని పిల్లలను తీసుకొని వచ్చి ఓటునమోదు చేసుకుని దొంగ గెలుపు గెలిచిన పల్లా రాజేశ్వర్‌రెడ్డికి మాట్లాడే అర్హతలేదని జనగామ డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆరోపించారు. జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన



విలేకరుల సమావేశంలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ జనగామ అభివృద్ధి పనులకోసం రూ. 25కోట్లు మంజూరయ్యాయని, జనగామ పట్టణప్రాంతం సుందరీకరణ చేయడంతోపాటుగా గ్రామాల అభివృద్ధికోసం సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషిచేస్తానని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పట్టణ, పల్లెప్రాంతాలలో తాగు, సాగునీటికి ఇబ్బంది లేకుండా చేస్తానన్నారు. పార్టీ కార్యకర్తలే నాకు సర్వస్వమని వారికి ఎప్పటికీ అండగా ఉంటానని తెలిపారు. ప్రజలకు ఆదర్శంగా ఉండవలసిన ఎమ్మెల్యే అవినీతికి పాల్పడుతున్నాడని, అనురాగ్ విద్యాసంస్థల్లోని పిల్లలను తీసుకొని వచ్చి ఓటునమోదు చేసుకుని దొంగ గెలుపు గెలిచిన పల్లా రాజేశ్వర్‌రెడ్డికి మాట్లాడే అర్హతలేదని ఆరోపించారు. ఎన్నికల్లో గెలుపు ఓటమిలు సహజమని, కాంగ్రెస్‌పార్టీ జెండా ఎత్తుకొని పనిచేసిన కార్యకర్తలతోపాటు నియోజక వర్గ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసుకుంటానని తెలియచేశారు. జనగామ సీనియర్ నాయకులు, పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, సర్వల నర్సింగరావు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శివరాజ్ యాదవ్, 16వ వార్డు కౌన్సిలర్ గాదెపాక రామచంద్రం, మేడ శ్రీనివాస్, ఆలేటి సిద్దిరా ములు, డీసీసీ కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి, అందాలు, మున్నీబేగం, సంజీవరెడ్డి, మచ్చ ప్రవీణ్, స్టాలిన్ పాల్గొన్నారు.

# గద్దెకు చేరిన జంపన్న

**-జంపన్న రాకతో మేడారం జాతరకు అంకురార్పణ**

**-జాతర ప్రాంగణాన్ని పరిశీలించిన అధికారులు**





*నల్లబెల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవం సమ్మక్క-సారక్కల జాతర గద్దెలకు జంపన్న రాకతో అంగరంగ వైభవంగా వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నాగరాజుపల్లి శివారు మద్దిమేడారం జాతర మంగళవారం ప్రారంభమైంది. జాతర పూజారులు దురిశెట్టి సమ్మయ్య-సమ్మక్క దంపతులు చింతల చెరువు నుండి జంపన్నను గద్దెకు తీసుకొచ్చి పట్టువస్త్రాలు తీసుకొచ్చి ప్రతిష్ఠించినట్లు పేర్కొన్నారు. అనంత ˊరం జాత ర ప్రాంగణ ంలో ఉన్న నాగేంద్ర ˊస్వా మి పుట్టకు ప్రత్యేక పూజ నిర్వహించి కడువ కుండలను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. వీరివెంట గ్రామీణ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ నైనాల నగేష్, దేవాలయ పూజారులు దురిశెట్టి నాగరాజు, హరికృష్ణ, సువర్ణ, జాతర చైర్మన్ గాదె సుదర్శన్ కమిటీ సభ్యులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

**నేడు సారక్క పగిడిద్ద రాజు రాక....**

మంగళవారం మద్దిమేడారంకు జంపన్న రాకతో జాతర కోలాహలం ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో నేడు బుధవారం సారక్క పగిడిద్ద రాజు, గోవింద రాజు స్వాములు, వరాల కుండలు, వనదేవతల ఆగమనంతో గద్దెలకు చేరుకుం టాయని జాతర పూజారులు పేర్కొన్నారు. ఈతంతు గాంధీనగర్ నుండి ప్రారంభమై వనదేవతలకు ఒడిబియ్యం సమర్పించే కార్యక్రమం గద్దెల వద్దే జరుగుతుందని పూజారులు దురిశెట్టి సమ్మయ్య-సమ్మక్క దంపతులు పేర్కొన్నారు.



జాతర ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ కిరణ్‌కుమార్

**రేపు గద్దెలకు సమ్మక్క రాక....**

రేపు అనగా గురువారం గిరిజనుల ఆరాధ్యదైవం తెలంగాణ ప్రజల మహాజాతర మద్దిమేడారంలోని గద్దెలకు సమ్మక్క చేరుకోవడంతో భక్తుల కోలాహలం, శివశక్తుల పూనకాలతో జాతర ప్రారంభమై భక్తులకు, వనదేవ తలకు దర్శనమిస్తారని జాతర పూజారులు పేర్కొన్నారు. వనం నుండి జనంలోకి వస్తున్న సమ్మక్క ఆగమణంతో పోలీసులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక్ష పర్యవేక్షణను ఏర్పాటు చేశారు. కట్టుదిట్టమైన భద్రత జాతర నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్ జాతర ప్రారంభం కావస్తున్న తరుణంలో మంగళవారం జాతర ప్రాంగణాన్ని పరిశీలించి ఏర్పాట్లను ఆయన స్వయంగా వీక్షించారు. అనంతరం జాతర నిర్వాహకులకు స్థానిక పోలీసులకు వివిధ శాఖల అధికారులకు పనుల సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ సిఐ శ్రీనివాస్, స్థానిక ఎస్ఐ నైనాల నగేష్, పోలీస్ సిబ్బంది, జాతర చైర్మన్ గాదె సుదర్శన్, జాతర కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి ఆలయంలో ఘనంగా లక్ష పుష్పార్చన


*నర్సంపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*



త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి మంగళ శాసనాలతో భీష్మ ఏకాదశి పర్వదిన సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు అరుట్ల వెంకటాచార్యులు శ్రీధరాచార్యులు, యాదగిరిచార్యులు, ఉదయత్ పూర్వం దేవతామూర్తులకు పంచామృత అభిషేకాలు, వేద మంత్రోచ్చరన మధ్య విశ్వక్సేన పూజ పుణ్యాహావచనం, అనంతరం ఉత్సవ మూర్తులకు లక్ష పుష్పాలంకరణ శతసహస్రనామావళితో ఘనంగా పూజాధికాలు జరిగాయి. తొలుత వికాస తరంగిణి నర్సంపేట శాఖ వారి ఆధ్వర్యంలో శ్రీవిష్ణు సహస్రనామ పారాయణము ఘనంగా జరిగింది. అనంతరం ఉత్సవ మూర్తులకు పువ్వులతో మహిళలు భక్తులు పూజాధికాలు చేశారు. ఇందులో భాగంగా సమతా యాత్ర కలశముతో ద్వారాకాపేట గ్రామ పురవీధుల్లో బయలుదేరి శ్రీమతే రామానుజ నమః అనే మంత్రం చెప్పుకుంటూ ఇచ్చిన బియ్యపు గింజలను సేకరించి ఆలయ ప్రదిక్షణ చేసి శ్రీరామానుజ అష్టోత్తరము చెప్పుకొని పూజాధికాలు చేసి కలశములో బియ్యం నిక్షిప్తం చేశారు. అనంతరం ఆలయ అర్చకులు, శ్రీధరచార్యులు వేదాశీర్వాదము వికాస తరంగిణి శాఖ వారినందరిని ఘనంగా సన్మానించారు. చివరగా తీర్థ ప్రసాద గోష్టి, మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గంధం నరేందర్‌గుప్త, సభ్యులు గోపగాని వెంకన్న, వేణు, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, నంద్యాల సురేష్‌రెడ్డి, ఒరుగంటి ప్రభాకర్, గాండ్లోజు భాస్కర్, బూరుగు సాంబయ్య, గంట లక్ష్మణరెడ్డి, తదితరులు, గ్రామ ప్రజలు, మహిళ భక్తులు, వికాస తరంగిణి శాఖ బాధ్యులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమీషనర్‌ను కలిసిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

*నర్సంపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*



నర్సంపేటకు నూతనంగా బదిలీపై వచ్చిన మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్‌ను స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ నిషేధ కరపత్రాలతో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గిరగాని సుందర్శన్‌గౌడ్, కోట డేవిడ్, ఏ.రాజశేఖర్, కే.వెంకటాచారిలు ఆవిష్కరించారు. నర్సంపేటలోని రోడ్లపై ఫ్లెక్సీ బోర్డులు, వెంటనే తీసివేయించాలని, బస్టాండ్‌లో గల వాటర్ కూలర్ ఏటీడబ్ల్యూను వెంటనే రిపేర్ చేయించాలని, అనుమతి లేని లేఅవుట్ పర్మిషన్ లేని ప్లాట్స్‌ను, ఇండ్ల నిర్మాణాలను వెంటనే ఆపివేయాలని కోరారు.

## ప్రజాప్రతినిధులు ప్రజల్లో నిలిచిపోవాలి


**-జడ్పీఫ్లోర్‌లీడర్ స్వప్న సుదర్శన్‌రెడ్డి**

*నల్లబెల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*



ప్రజాప్రతినిధులు అంటే ప్రజల్లో ఎల్లకాలం నిలిచిపోయేలా అందుబాటులో ఉండే విధంగా అభివృద్ధి పనులు చేపట్టి కలకాలం ప్రజలకు గుర్తుండేలా ఉండాలని నల్లబెల్లి జడ్పీటిసి, జడ్పీఫ్లోర్‌లీడర్ స్వప్న సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రాంపూర్ గ్రామంలో ఇటీవల పదవీవిరమణ పొందిన 29మంది సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమం ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పీఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి రాజకీయం అనేది పక్కన పెట్టి ప్రజాప్రతినిధిగా విధులు నిర్వహించినప్పుడు పారదర్శకంగా విధుల పట్ల బేదాభిప్రాయం లేకుండా వ్యవహరిస్తే ఆ వ్యక్తి చిరస్థాయిగా ప్రజల్లో గుర్తుండి పోతారని ఆమె పేర్కొన్నారు. రాజకీయం అనేది ఎన్నికల సమయంలో తప్ప మిగతా సమయాల్లో మనం ప్రజలు ఎన్నుకున్న వ్యక్తులుగా గుర్తుండి మనం చేసే అభివృద్ధితో పాటు ప్రజలకు అందించే ప్రభుత్వ పథకాలను నేరుగా అందేలా చూడటమే ప్రజాప్రతినిధుల కర్తవ్యం అన్నారు. ఐదు సంవత్సరాలు సర్పంచ్‌లుగా పదవిని పూర్తి చేసుకొని పదవీ విరమణ పొందుతున్న సర్పంచ్‌లకు ఆమె వీడ్కోలు పలికారు. అనంతరం ఆయా గ్రామాల సర్పంచ్‌లు మాట్లాడుతూ వారి పదవీకాలంలో ఉన్న కష్టాలు, సుఖాలను అధికారుల ముందు ఒకరికొకరుగా తెలియజేసుకున్నారు. పదవీ విరమణ పొందిన సర్పంచ్‌లకు శాలువా కప్పడంతో పాటు జ్ఞాపికలను అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజేష్, ఎంపిడివో జీ.నర్సింహామూర్తి ఇటీవల బదిలీపై వెళ్లిన ఎంపిడివో విజయ్‌కుమార్, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, పిఏసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, ఆయా గ్రామాల ఎంపిటిసిలు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మాజీ ఎంపిపిలు శ్రీనివాస్‌గౌడ్, బానోతు సారంగపాణి, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కార్యవర్గ సభ్యుడు పాలెపు రాజేశ్వర్‌రావు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త



## ఏసీపీని కలిసిన కాంగ్రెస్ నాయకులు

*నర్సంపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*



నర్సంపేట ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన కిరణ్‌కుమార్‌ని, నర్సంపేట మున్సిపాలిటీ కమీషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌ని కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు, మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకేను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. నర్సంపేట పట్టణ శాంతి భద్రతలు, అభివృద్ధిలో మా సహకారం మీకు ఎల్లవేళలా ఉంటుందని పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్య, కౌన్సిలర్ ఓర్సు అంజలి అధికారులతో అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, పట్టణ మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు మసూద్‌బేగ్, పటట్టణ అధికార ప్రతినిధి గుంటి వీరప్రకాష్, మాజీ వార్డు నెంబర్లు మేరుగు సాంబయ్య, గాజుల రమేష్, పట్టణ ప్రచార కార్యదర్శి జన్ను మురళి, పట్టణ ఉపాధ్యక్షులు దూడల సాంబయ్య, కొలువుల వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి నాంపల్లి వెంకన్న, పట్టణ ఓబీసీ కార్యదర్శి నాడెం నాగేశ్వర్, ఆడెపు రమా, ఇస్లావత్ పద్మబాయ్, బాణాల ప్రసన్న, అమల దేవి, లక్ష్మి, గునిగంటి సునీత, డివిజన్ అధ్యక్షులు లాకర్స్ రమేష్, 3వ డివిజన్ అధ్యక్షులు బీరం భరత్‌రెడ్డి, ఐదవ డివిజన్ అధ్యక్షులు పొన్నం నరసింహారెడ్డి, 8వ డివిజ్ అధ్యక్షులు గిరగాని రమేష్, అయూబ్‌ఖాన్, 13వ డివిజన్ ఇంచార్జి శ్రీరామోజు మురళి, బైరి మురళి, దేశీ సాయిపటేల్, అప్పల శ్రీకాంత్, కొప్పుల అశోక్, గుర్రం వెంకన్న, అన్నం రాజు, సర్వర్‌మియా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి

**- జడ్పీఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి**

*నల్లబెల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*



ప్రతి ఉద్యోగికి ఒక చోట నుండి మరొకచోటికి బదిలీ తప్పనిసరి అని నల్లబెల్లి జడ్పీటిసి జడ్పీఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల నల్లబెల్లి మండలం ఎంపిడివోగా పనిచేసిన ఎన్.విజయ్‌కుమార్ బదిలీపై వెళ్లడంతో వీడ్కోల సమావేశాన్ని ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్ అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పీఫ్లోర్‌లీడర్ స్వప్న మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీ అనేది తప్పనిసరి అన్న విషయం జగమెరిగిన సత్యం అని తాను పనిచేసే కార్యాలయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తన కర్తవ్యాన్ని పారదర్శకంగా నిర్వర్తించినప్పుడు ఆ ఉద్యోగి చిరస్థాయిగా ప్రజల్లో నిలిచిపోతాడని ఆమె గుర్తు చేశారు. ఏ ఉద్యోగి అయినా తమ విధుల పట్ల ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఒడిదుడుకులను అధిరోహించి నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తే ఆ ఉద్యోగి ఎక్కడికి వెళ్లినా రాణించవచ్చని ఆమె గుర్తు చేశారు. అనంతరం ఎంపిడివో ఎన్.విజయ్‌కుమార్‌ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజేష్, నూతన ఎంపిడివో జీ.నర్సింహామూర్తి, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, పిఏసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, మాజీ ఎంపిపిలు కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, బానోతు సారంగపాణి, నర్సంపేట, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు పాలెపు రాజేశ్వర్‌రావు, ఎంపిటిసిలు, ఎంపిడివో కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు, ఇటీవల పదవీ విరమణ పొందిన ఆయా గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# పోలీసుల ప్రత్యేక బందోబస్తు

## - జాతర దృష్ట్యా ట్రాఫిక్‌పై చర్యలు

**భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 20:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తు చేపడుతున్నారు. మేడారం జాతర దృష్ట్యా జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని పోలీసులతో పాటు రాచకొండ కమిషనరేట్ పరిధి నుంచి వచ్చిన సుమారు 30 మంది పోలీసులు నిరంతరం బందోబస్తులో నిమగ్నమవుతున్నారు. వచ్చివెళ్లే వాహనాలతో రద్దీ లేకుండా ఉండేందుకు వాహనదారులకు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తున్నారు. మరోవైపు అంబేద్కర్ కూడలిలో ప్రత్యేకంగా టెంట్ ఏర్పాటు చేసుకొని బందోబస్తులో పోలీసులు బిజీబిజీగా కానవస్తున్నారు. జిల్లా ఎస్పీ కిరణ్‌ఖరే సూచనల మేరకు ట్రాఫిక్ నియంత్రణలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్, ఆర్ ఎస్సై నాగ సురేష్, ఏఎస్సై ఒంపాల్, హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య

**మహాముత్తారం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**



మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామానికి చెందిన జంగపల్లి వెంకటయ్య(57) అనే రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. భూపాలపల్లి 100పడకల ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అప్పులు అధికం కావడంతో, పెట్టిన పెట్టుబడులకు దిగుబడి రాకపోగా తీవ్ర మనస్థాపంతో పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్లాస్టిక్‌పై జిల్లాస్థాయి సైన్స్ డ్రామా

**భూపాలపల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాస్థాయి సైన్స్ డ్రామాను, సైన్స్ మెనో యాక్షన్ నిర్వహించడం జరిగిందని జిల్లా సైన్స్ అధికారి మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..మన పరిసరాలలో ప్లాస్టిక్ వస్తువులను తొలగించాలని, వాటి స్థానంలో స్టీలు మట్టి కర్ర పాత్రలను ఉపయోగించాలని, సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ కవర్లను వాడకూడదని అన్నారు. ప్లాస్టిక్‌తో అనారోగ్యాలకు గురికావడం జరుగుతుందని తెలిపారు. డ్రామా పోటీలలో 50పాఠశాలలో సుమారు 200మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారికి బహుమతులు ప్రధానం చేశారు. రాజేష్, కుమారస్వామి, శశికళ, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## పరీక్షల నిర్వాహణపై అధ్యాపకులకు అవగాహన

**భూపాలపల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి సమీకృత జిల్లాల కార్యాలయ మీటింగ్ హాల్లో మంగళవారం 10వ తరగతి పరీక్షల నిర్వహణ చేసే చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్, సీ సెంటర్ కస్టోడియన్, మండల విద్యాధికారులకు, రూట్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అసిస్టెంట్ డైరెక్టర్ ముద్దమల్ల రాజేందర్ ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..పదవ తరగతి పరీక్షల కేంద్రాలు ప్రశాంత వాతావరణంలో జరిగేటట్లు మౌళిక సదుపాయాలు ఉండేటట్లుగా చూసుకోవాలని తెలిపారు. పరీక్షలు సజావుగా జరిపి జిల్లా కేంద్రానికి మంచి పేరు తీసుకువచ్చే విధంగా పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, చిట్యాల మండల విద్యాధికారి కొడపాక రఘుపతి, కిషన్ రావు, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.





## గని ప్రమాదంలో కార్మికుడికి గాయాలు

**భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**



భూపాలపల్లి సింగరేణి ఏరియాలోని కేటీకే ఒకటవ గనిలో మంగళవారం రెండవ షిఫ్ట్‌లో బదిలీ పిల్లర్ కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. రెండవ షిఫ్ట్‌లో గాజర్ల హరికృష్ణ అనే బదిలీ వర్కర్ 19వ రేస్ 12వ లెవల్లో విధులు నిర్వహిస్తున్నాడు. ఈక్రమంలో పని స్థలంలో హరికృష్ణకు ప్రమాదవశాత్తు రూఫ్ తగలడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. వెంటనే అతన్ని సింగరేణి ఏరియా హస్పిటల్‌కు తరలించి ప్రథమ చికిత్స నిర్వహించారు. అక్కడికి చేరుకున్న ఐఎన్‌టీయూసీ నాయకులు మెడికల్ ఆఫీసర్‌తో మాట్లాడి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు.

## ఉప్పరపల్లి పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవం

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**



మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించినట్లు పాఠశాల హెచ్ఎం టి.జయ పేర్కొన్నారు. ఇట్టి వేడుకల్లో డీఈవోగా మంద అఖిల, ఎంఈవోగా రెడ్డబోయిన హరీష్, ప్రధానోపాధ్యాయురాలిగా కాసాని కీర్తిప్రసన్న, పిఈటిలుగా మురళీకృష్ణ, నిక్సన్, జూనియర్ అసిస్టెంట్‌గా భూక్య నరేష్, ఉపాధ్యాయులుగా అస్మిత, భార్గవి, కీర్తన, లహరిక, నందిని, నీతూ, ప్రియా, రేష్మ, సమ్రిన్, సింధూజ, స్వాతి, అభిలాషన, అర్జున్, గణేష్, జాన్, మహేషన, రక్షిత, పవన్, రుతిక్, రోషన్, సంతోష్, తరుణ్, హారిక, అటెండర్‌గా వర్షితలు వ్యవహరించి పలువురును తమ వేశాదారణ అభ్యాసనతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్వకృషి పొదుపు సంఘాల అభివృద్ధి కొరకు ప్రతి సభ్యుడు కృషి చేయాలి

### -సమితి అధ్యక్షులు నూనె కుమారస్వామి

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

పొదుపు సంఘాల అభివృద్ధికి ప్రతి సభ్యుడు కృషి చేయాలని పొదుపు సంఘాల సమితి అధ్యక్షులు నూనె కుమారస్వామి అన్నారు. మంగళవారం చెన్నారావుపేట, అమీనాబాద్ గ్రామంలో బాపూజి పురుషుల పొదుపు సంఘం 31వ వార్షిక మహాసభలో సంఘ అధ్యక్షులు మురహరి రవి, సంఘ ఉపాధ్యక్షులు అముడవని సురేందర్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వార్షిక సభకు అతిథులుగా రేమిడి రవీందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క పొదుపుదారుడు పొదుపులను నిర్ణీత సమయంలో చెల్లించి సంఘ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో బండి విలిప్, పల్లకొండ తిరుపతి, గోనె కుమారస్వామి, జర్పుల హచ్చు, ఊరుగొండ రమేష్, మురహరి రఘు, మరాటి కర్ణాకర్, కట్టూరి రఘు, మామిండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## పది ఇంటర్నల్ మార్కును పరిశీలించిన అధికారులు

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**



మండలంలోని పలు హైస్కూల్ పాఠశాలలను మండల ఇంటర్నల్ టీం 1, 2 అధికారులు బైరి సరళ, మానుపాటి పాపమ్మ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థుల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ మండల ఇంటర్నటల్ టీం అధికారులు హైస్కూల్ చెన్నారావుపేట, సిద్దార్థ హైస్కూల్, సోషల్ వెల్ఫేర్, గురుకులం, చెన్నారావుపేట యందు గల పాఠశాలలను సందర్శించారు. ఈ పరిశీలనలో మండల విద్యాధికారి వి.రత్నమాల పాల్గొని విద్యార్థుల రికార్డులను పరిశీలించారు. సందర్భనతలో పదవ తరగతి విద్యార్థుల ఫార్మటీవ్ మార్కుల రికార్డ్స్‌ను బుక్ రివ్యూ, ల్యాబ్ ఆక్టివిటీస్, క్రియేటివ్ ప్రోబ్లేమ్స్, కోకర్రిక్యులర్ ఆక్టివిటీస్ తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. ఉపాధ్యాయులకు తగు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నల్ టీం మండల అధికారులు బైరి సరళ, మానుపాటి పాపమ్మ, టీం సభ్యులు పోలేపల్లి రవి, వేముల కిషోర్, ఎర్ర రవీందర్, జగన్మోహన్, అనుపమ, ఉమాదేవి, సురేష్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు అండెం కుమార్‌రెడ్డి, రజిని, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, జక్కుల జగదీష్, మేడి రమేష్, మాదుగుల కుమారస్వామి, గణేష్; విష్ణు, కొటేశ్వర్, వేణు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## మానవ మనుగడ కోసం మొక్కలను పెంచాలి

### -పర్యావరణాన్ని పరిరక్షించాలి

**దుగ్గొండి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

మానవ మనుగడ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పెంచాలని ఎంపిడివో అరుందతి అన్నారు. మండలంలోని గిర్నిబావి శివాజీనగర్ గ్రామంలో మంగళవారం వన నర్సరీ మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వన సేవకులు మొక్కలను చావకుండా పెంచాలన్నారు. ఎన్ని రకాల మొక్కలను పెంచారో వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాభోయే వర్షాకాలంలో ప్రతి రైతు మొక్కలను పెంచేవిధంగా చేయాలన్నారు. అనంతరం అంగన్‌వాడి కేంద్రాన్ని పరిశీలించారు. చిన్నపిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడి కేంద్రాలను బలోపేతం చేసేవిధంగా విద్యార్థు సంఖ్యను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వైనాల రాజు, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి సమ్మక్క సారలక్క జాతర ప్రారంభం

-గిరిజనుల ఆరాధ్యదైవం సమ్మక్క సారలక్క

-సమ్మక్కసారలమ్మ జాతరకు భారీగా బయలుదేరిన భక్తులు

-ప్రయాణికులతో కిక్కిరిసిన ఆర్టీసీ బస్సులు

మహబూబాబాద్,ఫిబ్రవరి20,ప్రభాతవార్త



ప్రపంచంలోనే ప్రసిద్దిగాంచిన జాతర మేడారం సమ్మక్క సారలక్క జాతర నేటి నుండి మూడు రోజుల పాటు ఘనంగా జరుగనుంది. గుడిలేని దైవంగా పేరుగాంచిన సమ్మసారలక్క జాతరకు రాష్ట్రం నలుమూలల నుండి ప్రజలు లక్షలాదిగా తరలి రానున్నారు. రాష్ట్ర రవాణాశాఖ ప్రత్యేక ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా మహబూబాబాద్ జిల్లా నుండి 150బస్సులను ప్రత్యేకంగా జాతరకోసం కేటాయించినట్లు డిపో మేనేజర్ తెలిపారు. మంగళవారం ఒక్కరోజే 75బస్సులు మహబూబా బాద్ డిపో నుండి మేడారంకు బయలుదేరినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఈ జాతరకు కూడా కొనసాగించారు. కాగా పురుషులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. మహబూబాబాద్ నుండి మేడారం జాతరకు వెళ్లే భక్తులకు ప్రతి ఒక్క టికెట్కు పెద్దవారికి రూ.350, పిల్లలకు రూ.200చొప్పున టికెట్ల ధరలు నిర్ణయించినట్లు డిపో మేనేజర్ వెల్లడించారు. మహిళా భక్తులు మేడారం జాతరకు కూడా మహాలక్ష్మి పథకాన్ని వర్తింపజేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## మందుబాబులకు అడ్డాగా మారిన నూతన మార్కెట్

-నాటి మంత్రి ప్రారంభించినా ఇంతవరకు వ్యాపారానికి నోచుకొని మార్కెట్

-మార్కెట్లో విచిత్రమైన వింతలు జరుగుతున్నాయి

-కూతవేటు దూరంలోనే పోలీస్‌స్టేషన్, ప్రక్కనే జిల్లా గ్రంథాలయం

-చోద్యం చూస్తున్న జిల్లా అధికారులు

మహబూబాబాద్,ఫిబ్రవరి20,ప్రభాతవార్త





గత ప్రభుత్వంలో ఐటీశాఖ మంత్రిగా ఉన్న కె.తారక రామారావు నూతన వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌ను ప్రారంభించారు. మంత్రి వస్తున్నారని హడావిడి చేసి ఏమాత్రం పూర్తికాని మార్కెట్‌కు అన్ని హంగులు దిద్ది ప్రారంభోత్సవం చేశారు. మంత్రి ప్రారంభించి వెళ్లిన నాటి నుండి ఇప్పటి వరకు ఈ మార్కెట్ వ్యాపారానికి నోచుకోలేదు. మార్కెట్ చుట్టూప్రక్కల వైన్‌షాపుల ఉండడంతో పగలనకా రాత్రులనకా మందుబాబులు నిత్యం అండగా మార్చుకున్నారు. మార్కెట్‌కు కూతవేటు దూరంలోనే పోలీస్‌స్టేషన్, మరోప్రక్క జిల్లా గ్రంథాలయం ఉండడం గమనర్హం. గ్రంథాలయానికి నిత్యం అనేకమంది విద్యార్థులు చదువుకోవడానికి వస్తున్నారని వారికి ఇలాంటి సంఘటనలు తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అంటున్నారు. రోజు రాత్రిపూట పెట్రోలింగ్ చేస్తూ పోలీసులు కూడా అదేరోడ్డు మార్గంలో నిత్యం ప్రయాణిస్తున్నా మందుబాబుల ఆగడాలు మాత్రం అడ్డుఅదుపులేకుండా పోయింది. అయితే ఈ మార్కెట్లో వింత విచిత్రమైన సంఘటనలు కూడా చోటు చేసుకుంటున్నాయని పలువురు చర్చించుకుంటున్నారు. వాహనదారులు కూడా తమ వాహనాలను మార్కెట్‌లోనే పార్కింగ్ చేసి పార్కింగ్ స్థలంగా ఉపయోగించుకుంటున్నారు. ఇంతా జరుగుతున్నా జిల్లా అధికారులు మాత్రం ఏమాత్రం పట్టించుకోకుండా చూసిచూడనట్లు వ్యవహరించడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం కోట్లు వెచ్చించి మార్కెట్ నిర్మించింది మందుబాబుల అడ్డా కోసమా అని ప్రజలు మండిపడుతున్నారు. నూతన ప్రభుత్వంలోనైనా అధికారులు చోరవ తీసుకొని మార్కెట్‌ను పునప్రారంభించి వ్యాపారస్తులకు అందుబాటులోకి తీసుకరావాలని వ్యాపారస్తులు కోరుతున్నారు.

## విద్యతోనే మానవ మనుగడ సాధ్యం

మరిపెడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్త




విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను ఆదిరోహించాలని కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు వంటికొమ్ము యుగంధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలోని దాగుర్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన వీడ్కోలు పార్టీలో ఆయన హాజరై మాట్లాడుతూ వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్నందున విద్యార్థులు ఇష్టంతో చదివి కన్న తల్లిదండ్రులకు, చదువునేర్పిన గురువులకు మంచి పేరు తీసుకరావాలన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్య సాధన కోసం నిరంతరం కృషిచేయాలన్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కవిత, దాగుర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.రమేష్, కరస్పాండెంట్ కె.మధుసూదన్‌రెడ్డి, డైరెక్టర్లు జి.వెంకటేశ్వర్లు, నాయకులు ఉపేందర్‌రెడ్డి, వెంకన్న, వెంకటరెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కృషి పట్టుదలతో ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలి

గార్ల, ఫిబ్రవరి20 (ప్రభాతవార్త):

చదువుకు పేదరికం అడ్డుకాకూడదని విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటు ప్రణాళిక బద్దంగా కృషి పట్టుదలతో కష్టపడి చదివి ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని మహబూబాబాద్ జిల్లా డిఐఈఓ సమ్మెట సత్యనారాయణ అన్నారు. ఫేర్‌వెల్‌డే సందర్భంగ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు క్రీడలను, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ రూపన్ గోవిందరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.చదువు అనేది విద్యార్థికి సోషల్ స్టేటస్ కాదని కాకుడదని, అనుభజ్ఞులైన అధ్యాపకులు బోధించే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు విద్యనేర్చుకుని ఉన్నస్థాయిలో సమాజం గర్వించ దగ్గా ఎదిగిన వారు ఉన్నారని సూచించారు. ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన మెరుగైన విద్య అందుతుందని, భట్టిపట్టించే విద్యకాకుండా విజ్ఞానంతో కూడిన విద్యతో పాటు భవిష్యత్‌ను చక్కదిద్దుకొనే సమాజంలో ఎదురయ్యే ఒడిదొడుకులను దాటుకునే సృజనాత్మకను కళాశాలలో నేర్చుకుంటారని స్పష్టం చేశారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులు అందించే విద్య ప్రభుత్వ కళాశాలలోనే అందుతుందని ప్రభుత్వ కళాశాలలో విద్యనభ్యసించాలని, ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ప్రిన్సిపాల్ గోవిందరావు సూచించారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అసోసియేషన్ అధ్యక్షులు పి.సదానందం, కార్యదర్శి ఎన్. వీరేంద్ర, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, ప్రముఖులు ఎల్ల అప్పయ్య, డిగ్రీ, జూనియర్ కళాశాలల అధ్యాపకులు జి.రఘుబాబు, ఈబద్యా ఆనంద్‌కుమార్, బాణోత్ జోగ్యానాయక్, వేముల రవీందర్, సిహెచ్. సత్యనారాయణ, గొడుగు జోమన్న, తోట నాగేశ్వరావు, జి.రాంబాబు, యు.శ్రీనివాస్, ఏ.ప్రసాదరావు, సుజాత. స్రవంతి, సంధ్య, నాన్‌టీచింగ్ సిబ్బంది విమల, డిఎస్‌జిపి అంబేద్కర్, రాజశేఖర్, ముత్తయ్య, సత్యనారాయణ, సిద్దిక్, విద్యార్థులు, తదితరులున్నారు.

## ఆహార భద్రతా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

మరిపెడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్త



ప్రజాపంపిణీ వ్యవస్థను విస్తరించి రేషన్‌కార్డుపై 14రకాల సరుకులు పేద ప్రజలకు అందించి ఆహార భద్రత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని బుర్హన్‌పురం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ క్యాంపెయిన్‌లో భాగంగా ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రభుత్వ నమోదును స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాల వల్ల కష్టజీవుల జీవన ఆదాయం పడిపోయి పేదల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కల కష్టంపై ఆధారపడిన నిరుపేదలకు జాతీయ పట్టణ ఉపాధిహామీ చట్టం చేయాలని, ధరల పెరుగుదలను అరికట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఆరు గ్యారెంటిలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల సంఘం ఆధ్వర్యంలో భారీ ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మధుసూదన్, లక్ష్మారెడ్డి, లక్ష్మమ్మ, వీరస్వామి, సైదమ్మ, ఇద్దమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి20,ప్రభాతవార్త

పదొవ తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. మంగళవారం స్థానిక హోలీ ఎంజెల్స్ పాఠశాలలో మార్చిలో జరుగబోయే పదోవతరగతి పరీక్షలపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రామారావు మాట్లాడుతూ పరీక్షా విధుల్లో ఉన్న సిఎస్, డిఓస్ ఒకరోజు ముందుగానే పరీక్ష కేంద్రానికి వెళ్లి భౌతిక వసతులను పరిశీలించాలని కోరారు. పరీక్షా కేంద్రాల చుట్టూ 144సెక్షన్ అమల్లో ఉంటుందని, జీరాక్స్ సెంటర్లను మూసివేయడం జరుగుతుందని తెలిపారు. ప్రశ్నాపత్రాలు తక్కువ పడితే ఎట్టి పరిస్థితుల్లో సొంత నిర్ణయాలు తీసుకోవద్దని విషయాన్ని వెంటనే ఉన్నతాధికారులకు చెప్పాలని తద్వారా అధనపు పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు హాల్‌టికెట్ మర్చిపోతే నెట్‌లో డౌన్‌లోడ్ చేసుకొని పరీక్షా కేంద్రంలో ఉన్న ఫొటోతో సరిపోల్చుకొని సరిగ్గా ఉంటే అనుమతించవచ్చని కోరారు. మాల్‌ప్రాక్టీస్‌లో విద్యార్థులు దొరికితే ఆ విద్యార్థులను తర్వాత పరీక్షలకు అనుమతించకూడదన్నారు. పరీక్ష విధులు నిర్వహించే వారు తూచా తప్పకుండా ఐడెంటి కార్డులు ధరించాలన్నారు. జిల్లాలో 48రెగ్యులర్ సెంటర్లు ఒకటి ప్రైవేట్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. 49సిఎస్‌లు, 49డిఓస్‌లు విధులు నిర్వహిస్తారన్నారు. వీరు గాక ఫ్లైయింగ్‌స్క్వాడ్, సిట్టింగ్‌స్క్వాడ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. ఒక్కో పరీక్షా కేంద్రానికి 10నుండి 13మంది ఇన్విజిలేటర్లు పనిచేస్తారని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఏసిజి శ్రీరాములు రిసోర్స్ పర్సన్‌గా వివరించారు. ఎంఈవోలు పూల్‌చంద్, రాము, సెక్షన్ ఇంచార్జ్ షాబీర్‌అలీ, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంఖ్యను పెంచాలి

దుగ్గొండి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని దుగ్గొండి స్కూల్ కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండలంలోని లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలలో ఆకస్మికంగా మంగళవారం తనిఖీ చేశారు. విద్యార్థుల రికార్డులను, సిబ్బంది రిజిస్టర్లను పరిశీలించారు. మధ్యాహ్న భోజన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వప్న, ఉపాధ్యాయులు, రవికిరణ్, వెంకట్‌రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మేడారంకు పగిడిద్దరాజు

*గంగారం, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త*

మండలంలోని పోనుగొండలన గ్రామం నుండి పగిడిద్దరాజు మంగళవారం మేడారం మహాజాతరకు తరలివెళ్ళాడు. నేటి నుండి ప్రారంభం కానున్న మహాజాతరకు వన దేవతలు వనం నుండి జనంలోకి చేరారు. గద్దెలపై కొలువుతీరుతున్న దేవతలు నాలుగురోజుల పాటు భక్తులు పూజలు అందుకోనున్నారు. ఇందులో పొనుగొండ్లకు చెందిన పెనక వంశీయులు పగిడిద్దరాజును మేళతాలాలతో శివశక్తుల పూనకాలతో మేడారం తరలించారు. కాలినడకన తమ ప్రయాణం కొనసాగించారు. జాతర శుక్రవారం అనంతరం తిరిగి పొనుగొండ్లకు పగిడిద్దరాజును తరలిస్తారు. వారం తరువాత నాగవెల్లి వెడుకను మూడు రోజులపాటు నిర్వహిస్తారు. ఈ తరలింపు కార్యక్రమంలో పూజారులు పెనుక సురేందర్, రాజేశ్వర్, వెంకన్న, పురుషోత్తం కమిటీ సభ్యులు ఎంపిపి సువర్ణపాక సరోజన తదితరులు పాల్గొన్నారు.



# యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు

*నర్సింహులపేట, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త*

పంటల సాగులో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చునని మండల వ్యవసాయశాఖ అధికారి రామకృష్ణ రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని పెద్దనాగారం స్టేజీ గ్రామపంచాయతీ పరిధిలోని వరిపంట క్షేత్రాలను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ.... ప్రస్తుతం వరిపంటలో మొగిపురుగుతోపాటు జింకులోపం అధికంగా ఉన్నందున రైతులు నీటి నివారణకు సరైన మందులు పిచుకారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దనాగారం రైతులు కోమిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# డిజిటలైజేషన్‌తో మానవ అభివృద్ధి జరగాలి

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త :*

డిజిటలైజేషన్‌తో మానవ అభివృద్ధి జరగాలని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్ వారి ఎడ్యుకేషన్ విభాగం కేయూ ఎడ్యుకేషన్ విభాగం సంయుక్తంగా విశ్వవిదాయలయ కామర్స్ విభాగంలో యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్ ఎడ్యుకేషన్ విభాగం ఆచార్యులు డాక్టరన రావుల కృష్ణయ్య, విశ్వవిద్యాలయ ఎడ్యుకేసన్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.రణధీర్‌రెడ్డి సంయుక్తంగా నిర్వహించిన ద ఇంపాక్ట్ ఆఫ్ డిజిటలైజేషన్ ఆన్ సోసియో-ఎకనామిక్ కండిషన్ ఇన్ తెలంగాణ: ఎ క్రిటికల్ సర్వే ఆఫ్ సెలక్టెడ్ ఏరియాస్ అనే అంశంపై నిర్వహించిన ఒకరోజు కార్యశాలలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రపంచానికి విజ్ఞానాన్ని అందించిన దేశం భారతదేశం, డిజిటల్‌గా కూడా శరవేగంగా భారతదేశం ముందుకు వెళ్ళుతుందని, ప్రస్తుత యువత డిజిటల్ అక్షరాస్యతలో చాలా ముందున్నారని అన్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విప్లవం ఒక సమస్య కాకూడదని, వినాశకరిగా ఉండకూడదని, లోటుపాట్లు అధిగమించాలని, డిజిటల్ టెక్నాలజీ వినియోగం మన ప్రజ్ఞతో ఆధారపడి ఉంటుందన్నారు.



కార్యక్రమంలో హైదరాబాద్‌సెంట్రల్ యూనివర్శిటీ ఆచార్యులు ఆచార్య జె.వి.మధుసూదన్, రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, ఎడ్యుకేషన్ విభాగ డీన్ ఆచార్య రామనాథకిషన్, విశ్రాంత చార్యులు ఆచార్య డి.రాజేంద్రప్రసాద్, రెండు యూనివర్శిటీల పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీ అధిష్టానం మాదిగలకు ఆరుపార్లమెంట్ సీట్లు ఇవ్వాలి

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త :*

వరంగల్ పార్లమెంట్ సీటు మాదిగ వ్యక్తులకు ఇవ్వాలని మాదిగ విద్యావంతుల వేదిక కేయూ కన్వీనర్ డాక్టర్ గజ్జల మల్లేశ్ ఆధ్వర్యంలో కేయూలో నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ మల్లేశ్, డాక్టర్ ప్రేమ్‌సుందర్ జాక్ ఛైర్మన్ డాక్టర్ మంద వీరస్వామి, జాక్ వ్యవస్థాపక అధ్యక్షులు మాట్లాడుతూ అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారం నిర్మించబడాలంటే కేసీనం ఎస్సీ సామాజిక వర్గం నుంచి వివిధ రాజకీయ పార్టీలు టికెట్ ఇచ్చే విషయంలోకోట్ల రూపాయలను పక్కన పెట్టి మెరిట్ నిజాయితీ విద్యార్హతలను బట్టి అంబేద్కర్ ఆలోచన పట్ల సేవాధృక్పథం ఉన్నవారిని ఎలాంటి అవినీతి చేయకుండా తన జాతికొరకు పనిచేస్తున్న ఎస్సీ ప్రయోజనాల కొరకు పనిచేసిన వారికి అలాగే అత్యంత విద్యావంతులైన వారికి టికెట్ ఇవ్వాలని కేయూ మాదిగ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీలను కోరుతున్నామన్నారు. సమావేశంలో డాక్టర్ గజ్జల మల్లేశ్ మాదిగ, విద్యావంతుల వేదిక కన్వీనర్ డాక్టర్ మంద వీరస్వామి, కేయూ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు, డాక్టర్ ప్రేమ్‌కుమార్,



కేయూ జేఏసీ ఛైర్మన్, విద్యార్థులు, సంఘాల నాయకులు, జిల్లా అధ్యక్షులు మంద నరేష్, మనోహర్, వడ్డేపల్లి మధు, డా.దామెర భిక్షపతి, డా.ఒంటేరు రవీందర్, డా.ప్రవీణ్, డా.ఆకునూరు సుదయ్య, విద్యార్థులు శ్రీనాథ్, అనిల్, సూర్యకుమార్, శ్రావణి పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే మొలుగూరి కాంగ్రెస్‌లోకి రావడం హర్షనీయం

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,జిల్లా ఓ.బి.సి కోఆర్డినేటర్ బొమ్మ చంద్రమౌళి

*నడికూడ,(ప్రభాతవార్త:*

పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి కాంగ్రెస్ పార్టీలోకి రావడం హర్షనీయమని పార్టీ సీనియర్ నాయకులు,జిల్లా ఓబిసి కోఆర్డినేటర్ బొమ్మ చంద్రమౌళి అన్నారు.ఆయనతో పాటు పార్టీ నాయకులు నారగాని కుమారస్వామి,వాంకె రాజయ్య,ఏండిగ రాజేశ్వర్‌రావు,అట్టెం బాబు వలుపుర్ గ్రామ నాయకులు మంగళవారం పరకాలలోని మొలుగూరి ఇంటి వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి కాంగ్రెస్ పార్టీలోకి రావడం కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం కలుగుతుందని హర్ష భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు తాళ్ల నవీన్,వనపర్తి నవీన్,తాళ్లపల్లి యుగెందర్,మరియు గ్రామ నాయకులు నారగాని అయిలయ్య,పల్లె రామస్వామి పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

# అక్రమంగా ఇసుకను తరలిస్తే కేసులు నమోదు

*నర్సింహులపేట, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త*

ఏలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని తహశీల్దార్ నాగరాజు అన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...ప్రభుత్వ నిబంధనల మేరకు మండలంలోని ఆకేరువాగు పరిసర ప్రాంతాలైన జయపురం,ముంగిమడుగు గ్రామాల నుండి ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# బిజేపి జిల్లా కార్యదర్శిగా చారీ

*కేసముద్రం,ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త*



మండలంలోని విలేజ్ కేసముద్రం గ్రామానికి చెందిన రామదుగు వెంకటాచారీ బిజేపి జిల్లా కార్యదర్శిగా నియామ మయ్యారు. ఈ సందర్భంగా వెంకటచారీ మాట్లాడుతూ.... తన నియామకానికి సహకరించిన పార్టీ జిల్లా,రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు కళ్యాణలక్ష్మి,షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ

*నెల్లికుదురు, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త*



నేడు మండలంలోని వివిద గ్రామాలకు చెందిన ఎంపిక చేయబడిన లబ్దిదారులకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ చేతుల మీదుగా కళ్యాణలక్ష్మి,షాదీ ముభారక్ చెక్కులను పంపిణీ చేయనున్నట్లు స్థానిక తహశీల్దార్ కోడివింతల రాజు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ...తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముభారక్ చెక్కులను ఉదయం 11గంటలకు ఎమ్మెల్యేచే పంపిణీ చేయడం జరుగుతుందని కళ్యాణలక్ష్మి,షాదీ ముభారక్ చెక్కులకు ఎంపికైన లబ్దిదారులకు ముందుగానే సమాచారం ఇచ్చామ న్నారు.కళ్యాణలక్ష్మి,షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి జడ్పిటీసీ, ఎంపిపి,ఎంపిటీసిలతోపాటు మాజీ ప్రజాప్రతినిధులు,లబ్దిదారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# భాదితులకు పరకాల ఎమ్మెల్యే ఓదార్పు

*నడికూడ,(ప్రభాతవార్త:*

హన్మకొండ జిల్లా నడికూడ మండలం రాయపర్తి గ్రామంలో ఎస్సీ కాలనీలోని కంది పద్మ ఇల్లు ఇటీవల ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై ఇల్లు పూర్తిగా కాలిపోగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మంగళవారం సందర్శించి బాధితులను ఓదార్చారు.బాధితులకు తక్షణ ఆర్థిక చేయడం జరిగింది. ఈ అగ్ని ప్రమాదంలో ఇల్లు పూర్తిగా కాలిపోయి అస్తి నష్టం కాగా వారి పిల్లలకు సంబందించిన స్టడీ సర్టిఫికెట్స్ కూడా కాలిపోయాయి.ఆధికారులు కూడా ఆర్థిక సాయం అందించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్‌రెడ్డి,నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్,గ్రామ ఎంపిటిసి పర్నెం శ్రీలత మల్లారెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షుడు మారం దేవేందర్ రెడ్డి మరియు సీనియర్ నాయకులుపాల్గొన్నారు.

# అనారోగ్య బాధితున్ని పరామర్శించిన ఎమ్మెల్యే

## -సీఎం సహాయనిధి చెక్కు అందజేత

ప్రభాతవార్త- బాలసముద్రం:
కాజీపేట 47వ బోడుగుట్టకు చెందిన ల్యాదెల్ల అభిరామ్ అనారోగ్యంతో నీమ్స్ హాస్పిటల్‌లో చికిత్స నిమిత్తం చేరారు. హాస్పిటల్‌లో వైద్యులు అతని వైద్య ఖర్చులకు 5లక్షల ఖర్చు అవుతాయని చెప్పడంతో తండ్రి ల్యాదల్ల రాజు బాధితుల స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని కలిసి తమ సమస్యను విన్నవించగా వెంటనే వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి స్పందించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.2లక్షల 50వేల వైద్యఖర్చుల కొకు ల్యాదెల్ల అభిరాంకు చికిత్సను చేయించారు. సర్జరి చేసుకొని వచ్చిన ల్యాదెల్ల అభినంను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ డిపార్టుమెంట్ చైర్మన్ బొమ్మతి విక్రం, డివిజన్ అధ్యక్షుడు



ఆగార్డిది శివాజి, వరంగల్ వెస్ట్ సోషల్ మీడియా కార్యదర్శి బొమ్మతి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయం ముందు ఎబీవీపీ నాయకుల నిరసన

ప్రభాతవార్త-బాలసముద్రం:
పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజురియంబర్స్‌మెంట్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు హన్మకొండ జిల్లా ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ అయితే నిఖిల్, ఆరెపల్లి సుజిత్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజురియం బర్స్‌మెంట్‌లో విడుదల చేని గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక పోకడలతో ముందుకు సాగింది. ఈ ప్రభుత్వమైన స్పందించి విద్యార్థుల బకాయిలను చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాళ్లపెల్లి అరుణ్, జోనల్ ఇంచార్జి శ్రవణ్‌కుమార్, రోహిత్, సాయి,



ప్రకాష్, రేవంత్, అభిరామ్, భరత్, సర్దార్, వంశీ, తిరుపతి, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా తోట పవన్ నియామకం

ప్రభాతవార్త- సుబేదారి:
యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా తోట పవన్ నియమితులైనట్లు రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా మంగళవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. తన నియామకానికి సహకరించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయినికి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు రేపల్లె శ్రీరంగనాథ్, అలువాల



కార్తిక్, పల్లె రాహుల్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయండి

మోత్కూర్,ఫిబ్రవరి20, ప్రభాతవార్త:
బుధవారం మోత్కూర్‌లో విజయసంకల్ప యాత్ర బస్సు యాత్రను జయప్రదం చేయాలని మోత్కూరు బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు పోచం సోమయ్య కోరారు. మంగళవారం గోడపత్రిక విడుదల చేస్తూ భాగ్యలక్ష్మి క్లస్టర్ భోనగిరి నుండి బయలుదేరి బుధవారం సాయంత్రం మోత్కూర్‌కి చేరుకుంటుందని, ఈ యాత్రలో బీజేపీ రాష్ట్ర నాయకులు ఈటల రాజేందర్‌తో పాటు బీజేపీ అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ ముఖ్యఅతిథులుగా పాల్గొనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు గుజ్జ సోమ నరసయ్య, ఏనుగు జితేందర్ రెడ్డి, పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి మరాటి అంజయ్య, పట్టణ ఉపాధ్యక్షులు ఎడ్ల రాము, ఆర్ఎస్ శ్రీనివాస్, రూరల్ మండల ఉపాధ్యక్షులు గుదే మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణం

పెద్దవూర, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:
నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం చలకుర్తి గ్రామంలో రోడ్డు సుద్దర్వానపల్లె రోడ్డు నందు ఉన్న శ్రీ గోవిందమాంబ సమేత శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 336 ఆరాధన ఉత్సవాలలో భాగంగా మంగళవారం స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కలియుగ దైవం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేం ద్రస్వామి దుష్ట శిక్షణ శిష్ట సంరక్షణ అర్థం శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి శ్రీ ప్రకృతాంబ పరిపూర్ణచార్యులను విశ్వకర్మ దంపతులకు సరస్వతీ నది తీరంలో శ్రీ కీలకనామ సంవత్సర కార్తీక శుద్ధ ద్వాదశి క్రీస్తుశకం 1608వ సంవత్సరంలో జన్మించారని పురాణాలు చెపుతున్నాయి. స్వామి బాహ్య ప్రపంచంలో 85 సంవత్సరాలు గడిపి క్రీస్తుశకం 1693లో ముఖనామ సంవత్సర వైశాఖ శుద్ధ దశమి నాడు సజీవ సమాధి నిష్ట వహించారు. ఆనాడు నుండి ఈనాటి వరకు జగత్ కళ్యాణ కోసం యోగ నిద్ర ముద్రితులై భక్త_దుల నీరజనాలు అందుకున్నారు.. స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి మండలం నుంచి వంద సంఖ్యలో భక్తులు హాజరై కళ్యాణాన్ని కనులారా వీక్షించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఉత్సవాలకు మంత్రి కుందూరు జానారెడ్డి, మాజీ జడ్పీవైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి పాల్గొని కళ్యాణాన్ని వీక్షించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రమావత్ శంకర్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అబైకానీ లక్ష్మయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## సిరిసిల్ల రాజయ్యను స్వాగతం పలికిన పశ్చిమ ఎమ్మెల్యే

ప్రభాతవార్త- సుబేదారి:



కాజీపేట చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ చైర్మన్‌గా నియమితులై మొట్టమొదటిసారి హనుమకొండ జిల్లాకు విచ్చేస్తున్న సందర్భంగా సిరిసిల్ల రాజయ్యకి కాజీపేట చౌరస్తాలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి స్వర్ణ, జక్కుల రవీందర్, విజయ, సయ్యద్ రజాలి, వేముల శ్రీనివాస్, పోతుల శ్రీమాన్, తోట వెంకన్న, వీరగంటి రవీందర్, చీకటి ఆనంద్, నెక్కొండ కిషన్, గొల్కొండ రాంబాబు, మహ్మద్ అంకూష్ తదితరులు ఉన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడిని ఆహ్వానించిన అమ్మవారిపేట జాతర కమిటీ సభ్యులు

ప్రభాతవార్త- కరీమాబాద్



అమ్మవారిపేట దామెరగుట్టల వద్ద 2024 ఫిబ్రవరిలో 21 నుంచి 24 వరకు తేదిలలో జరిగే సమ్మక్క-సారలమ్మ జాతరకు రావలసిందిగా శివనగర్‌లోని వారి స్వగృహం నందు కలిసి జాతర నిర్వాహణ కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్‌ని ఆహ్వానించారు.

## తాత్కాలికంగా నీటి సమస్య పరిష్కరించిన కార్పొరేటర్

ప్రభాతవార్త- కరీమాబాద్:



34వ డివిజన్ శివనగర్‌లో నీటి కష్టాలు పైప్‌లైన్ రిపేర్ వలన నీళ్లు రాకపోవడంతో కార్పొరేటర్ నీటి ట్రాక్టర్ ట్యాంకర్‌లతో నీటి సరఫరా చేస్తూ తాత్కాళిక సమస్య నుండి గట్టెక్కించారు. ఈ సందర్భంగా డివిజన్ వాసులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# చెరువులు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్,ఫిబ్రవరి20,(ప్రభాతవార్త*

కుంటలు, చెరువులు ఆక్రమణలకు గురికాకుండా తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అధికారులను ఆదేశించారు. మంగలవారం జిల్లా అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్సవ్‌టోప్పో, డేవిడ్, నీటి పారుదల, మున్సిపాలిటి, రెవెన్యూశాఖల అధి కారులతో కలిసి జిల్లాకేంద్రంలోని నిజాం చెరువు, గోపాలపురం, బంధంచెరువు, కంబాల చెరువులను సందర్శించి పరిశీలించారు. ఈ



సందర్భంగా గోపాలపురం గృహ నివాసితులతో కలెక్టర్ మాట్లాడారు. కంబాలచెరువు, బంధంచెరువులకు ఎఫ్‌టిఎల్ ఫిక్స్ చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ చెరువులను ఎవరైనా ఆక్రమించాలని చూస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. నిజాం చెరువుకు ఎఫ్‌టిఎల్ ఫిక్స్ చేయాలని నీటిపారుదల, రెవెన్యూ, మున్సిపల్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట నీటిపారుదల అధికారి సమ్మిరెడ్డి, ఏడి సర్వేయర్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ నర్సింహమూర్తి, మున్సిపల్ కమిషనర్ రవీందర్, తహశీల్దారు భగవాన్‌రెడ్డి, మున్సిపల్ డిఈ ఉపేందర్ తదితరులు ఉన్నారు.

# ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

**-జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్**

*మహబూబాబాద్,ఫిబ్రవరి20,(ప్రభాతవార్త*



త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అధికారులకు కేటా యించిన విధులు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అధనపు ఎస్పి జోగుల చెన్నయ్యతో కలిసి మాట్లాడుతూ గతంలో అసెంబ్లీ ఎన్నికలకు అధికారులు నిబద్ధతతో పనిచేశారని అదేవిధంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అధికారులు అంకితభావంతో పనిచేయాలని కోరారు. అధికారులకు కేటాయించిన కాపిని అందజేయడం జరిగిందని అందుకు సంసి ద్దులై ఉండాలన్నారు. ప్రతి ఒక్కరికి వారి నిర్వహణ విధులను తెలియజేస్తూ సెలవులకు అనుమతి లేదని గ్రహించాలన్నారు. పోలీస్ అధికారుల సహకారం ఉంటుందని సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు. ఫిబ్రవరి 19 నుండి 25 వరకు స్వీప్ కార్యక్రమాలు చేపడుతున్నందున సంబంధిత శాఖల అధికారులు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పిసిఈవో రమాదేవి, డిఆర్‌డిఏ పిడి పురుషోత్తం, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మేడారంలో రూ. 110 కోట్లతో అభివృద్ధి పనులు

**మొదటి పేజి తరువాయి :**

ఏర్పాట్లలో పూర్తి చేసింది. పంచాతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క డా. దనసరి అనసూయ సీతక్క పర్యవేక్షణలో భక్తులకు ఎటువంటి లోటుపాట్లు జరుగవద్దనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రూ. 110 కోట్ల నిధులను మంజూరు చేశారు. తెలంగాణ లో మహ కుంభమేళగా ప్రసిద్ధి గాంచిన అతిపెద్ద గిరిజన జాతర రెండేళ్లకోసారి మాఘమాసంలో నాలుగు రోజుల పాటు ఈ జాతర జరుగుతుంది. ఈ జాతరకు తెలంగాణ నుండే గాక ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్ రాష్ట్రాల నుండి సుమారు కోటి మందికి పైగానే వస్తారు. ఇప్పటికే సుమారు 58 లక్షల మంది భక్తులు మందస్తుగా తల్లుల దర్శనం చేసుకోగా, జాతర సమయంలో సుమారు రెండు కోట్ల మంది పైగానే భక్తులు రానున్నారని అధికారులు అంఛనా వేస్తున్నారు. భక్తుల సౌకర్యం కోసం రోడ్లు, స్నానఘట్టాలు, షెడ్లతో పాటు అదనంగా షెడ్లు ఏర్పాటు చేశారు. భక్తుల రవాణ కోసం 6 వేల ఆర్టీసీ బస్సులు, భక్తులకు త్రాగునీరు, మరుగుదొడ్లు, అదనపు స్నానఘట్టాలు, బ్యాటరీ ట్యాప్స్, వైద్యం, పారిశుద్ధ్యం, పార్కింగ్ స్థలం ఏర్పాటు, కరంటు సౌకర్యం ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీతో పాటు నోడల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు జాతర నిర్వహణకు మేడారంలోనే ఉన్నారు. మేడారం జాతరలో 300 ఎల్‌ఈడీ స్క్రీన్‌లు, 300 సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలు ఏర్పాటు తో నిరంతరం నిఘా ఏర్పాటు చేశారు. ఆలయ పరిసరాలను 10 జోన్‌లు, 38 సెక్టార్లు, 60 సబ్ సెక్టార్లు విభజించి సెక్టార్ల వారీగా అధికారులు సిబ్బందిని నియమించారు. సెక్టోరియల్ అధికారులకు వాకీటాకీలు ఇచ్చారు. దాదాపు 16 వేల మంది ఉద్యోగులు మేడారంలో విధులు నిర్వహిస్తున్నారు.

# మహబూబాబాద్ జిల్లా పోలీస్‌శాఖకు కీర్తి ప్రతిష్టలు తీసుకరావాలి

**-అడిషనల్ ఎస్పి జోగుల చెన్నయ్య**

*మహబూబాబాద్,ఫిబ్రవరి20,(ప్రభాతవార్త*



నూతనంగా అర్హత సాదించి శిక్షణకు వెళ్తున్న శిక్షణ కానిస్టేబుల్స్ మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖకు కీర్తి ప్రతిష్టలు తీసుకరావాలని జిల్లా అధనపు ఎస్పి జోగుల చెన్నయ్య అన్నారు. మొత్తం 137మంది ఎంపిక కాగా వారు శిక్షణ నిమిత్తం వివిధ ట్రెనింగ్ సెంటర్‌లకు వెళ్తున్న క్రమంలో మంగళవారం వారికి కిట్‌లు, ఆర్టికల్స్ అందజేశారు. అందులో 49మంది మహిళా కానిస్టేబుళ్లు ఉండగా 88మంది పురుష కానిస్టేబుళ్లు ఉన్నారు. ఈ సందర్భంగా అధనపు ఎస్పి చెన్నయ్య మాట్లాడుతూ పోలీస్ కానిస్టేబుళ్ల నియామకంలో భాగంగా స్టైఫండరీ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్లుగా ఎంపికై తొమ్మిది నెలల శిక్షణకు వెళ్తున్న ట్రైనీ కానిస్టేబుళ్లతో మాట్లాడారు. నేటి పరిస్థితులకు తగ్గట్టుగా ప్రజలకు సేవలందించే రీతిలో ట్రైనీ కానిస్టేబుళ్లకు శిక్షణ సమయంలో మానసికంగా, శారీరకంగా అలాగే వివిధ అంశాలపై అవగాహన కల్పించే తరహాలో శిక్షణ అందజేయబడుతుందని తెలిపారు. ఈ శిక్షణతో పదవి విరమణ పొందే వరకు ఎలాంటి సమస్య వచ్చినా ఎదుర్కొనే పోలీస్ అధికారిగా రూపాంతరం చెందుతారని అన్నారు. ఆయన వెంట జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# టచ్ స్టోన్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**తృణ ధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు**

**పంచాయతీ రాజ్ శాఖా మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క**

*ములుగు, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త :*

మేడారం జాతరలో టచ్ స్టోన్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. మేడారం జాతర లో టచ్ స్టోన్ ఫౌండేషన్ వారి వసుధ ఫుడ్స్ ద్వారా చిరు ధాన్యాలతో తయారుచేసిన ఉత్పత్తుల వితరణ విక్రయ కేంద్రాన్ని మంత్రి సీతక్క మంగళవారం ప్రారంభించారు. ఉత్పత్తులలో ప్రధానంగా కుకీస్, స్నాక్స్, కుకీస్, క్రిస్పి నూడుల్స్, సహజ పానీయాలు ఎలాంటి హానికరమైన మసాలాలు రంగులు రసాయనాలు లేకుండా ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ మేడారం జాతరలో చిరు ధాన్యాల ఉత్పత్తుల వితరణ కేంద్రం ఏర్పాటు చేయడం, ఉత్పత్తులను ప్రజల్లోకి తీసుకువచ్చిన శ్రీ సత్య గౌర చంద్ర దాస ప్రభువున, విఘ్నేశ్వర దాస ప్రభువుకు సీతక్క శుభాకాంక్షలు తెలిపారు. వీరు తీసుకున్న మంచి



నిర్ణయంతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. మధుమేహ వ్యాధి, హృద్రోగ వ్యాధిగ్రస్తులకు, చిన్న పిల్లలకు, యువకులకు మంచి పోషకాహారం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, ఇల్లా ఉపాధ్యక్షుడు పల్లె జయపాల్ రెడ్డి, నేషనల్ బిజినెస్ హెడ్ నాగరాజు, తెలంగాణ హెడ్ కంచ నరేష్, డిస్ట్రిబ్యూటర్ సిద్దార్థ, దినేష్ తదిరులు పాల్గొన్నారు.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్

*కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త :*

వరంగల్ మహానగరంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవ స్థానాన్ని తెలంగాణ దేవాదాయ ధర్మా దాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్ దంపతులు సందర్శించారు. మంగళ వారం ఆలయానికి విచ్చేసి అనిల్ కుమార్‌కు ఆలయ ఈవో శేషుభారతి, ప్రధాన అర్చకులు భద్రకాళి శేషులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ముందుగా వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలో



అమ్మ వారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మహ మండ పంలో కమిషనర్ అనిల్‌కుమార్ దంపతులకు ప్రధాన అర్చకులు శేష ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు, వేద విద్యార్థులు మహాదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలు బహుకరించి ప్రసాదములు అందచేశారు. ఈకార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ మల్లికార్జున్‌రెడ్డి, దేవాదాయశాఖ వరంగల్ జోన్ ఉప కమిషనర్ టి.శ్రీకాంత్‌రావు, అసిస్టెంట్ కమిషనర్ రామల సునీత, డిప్యూటీ కమిషనర్ కార్యాలయ సూపరింటెండెంట్ ఎం.వీరస్వామి, ఇన్‌స్పెక్టర్ సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన అదనపు రెవెన్యూ కలెక్టర్

*కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త :*

వరంగల్ జిల్లా అదనపు (రెవెన్యూ) కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన జి.సంధ్యారాణి మంగళవారం కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందచేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కూడా వారికి శుభాకాంక్షలు తెలియచేశారు.



# కాజీపేటను అభివృద్ధి చేస్తా

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి**

*కాజీపేట, (ప్రభాతవార్త :*

వరంగల్ పశ్చిమ నియోకవర్గంలోని అతికీలకమైన కాజీపేట పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. కాజీపేట పట్టణంలోని 47,62,63వ డివిజన్‌లో మంగళవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాజీపేట వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్క రించాలని సంబంధిత అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. అంతకు ముందు డివిజన్‌లో అడుగడుగునా ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా బోడగుట్టకు చెందిన అభిరామ్ అనే విద్యార్థిని పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్‌యాదవ్, విజయశ్రీ, సయ్యద్ రజాలి, మాజీ కార్పొరేటర్లు అబూబాకర్, రావుల సదానందం, సుంచు అశోక్, గుంటి కుమార్‌స్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికారి ప్రతినిధి ఎండీ.అంకుష్, నాయకులు సింగారపు రవిప్రసాద్, సిరిల్ లారెన్స్, షేక్ అజ్గర్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆర్టీసి బస్టాండ్‌ను పర్యవేక్షించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

*నర్సంపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*



నర్సంపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు బస్టాండ్‌లో మేడారం వెళ్ల భక్తులకు ఆర్టీసి సిబ్బందికి ఏర్పాటు చేసిన సౌకర్యాలను మంగళవారం పరిశీలించారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచనల మేరకు మేడారం వెళ్లే భక్తులకు క్యూలైన్లు ఆర్టీసి అధికారులు ఏర్పాటు చేసిన సౌకర్యాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ప్రసన్న లక్ష్మి నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కల్లపల్లి రవీందర్‌రావు, మున్సిపాలిటీ ఫ్లోర్లీడర్ వేముల సాంబయ్యగౌడ్ మాట్లాడుతూ ప్రజలు భక్తులు, ఆర్టీసిని సద్వినియోగం చేసుకోవాలని బస్సు ఎక్కేటప్పుడు దిగే సందర్భాల్లో జాగ్రత్తలు పాటిస్తూ పిల్లలను భద్రపరుచుకోవాలని దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆర్టీసి సిబ్బందికి కావలసిన నీటి సౌకర్యాన్ని మున్సిపల్ అధికారులతో ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్, ఎంపిటిసి కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, మాజీ జడ్పిటిసి సంజయ్‌కుమార్, మాజీ వార్డు మెంబర్ నాడెం నగేష్, ఆర్టీసి సిబ్బంది పీఎంరావు, తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

*దుగ్గొండి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*



క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎలుగొండ రామస్వామి, అనుముల కృష్ణమూర్తి అన్నారు. మండలంలోని లక్ష్మీపురం, గిర్నిబావి మహాత్మజ్యోతి రావుపూలే గురుకుల పాఠశాలను మంగళవారం పదో తరగతి ఇంటర్నల్ మార్కుల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించాలన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు 10/10 జీపీఏ సాధించాలన్నారు. అనుకున్న గమ్యం నెరవేరాలంటే నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కూరోజు దేవేందర్, ఉపాధ్యాయులు మహేంద్రనాద్, శ్రీనివాస్, రఘునందన్, రామకృష్ణ, ఆనంద్‌కుమార్, సీతారాంరెడ్డి, మధుమోహన్, సుమలత, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు పూర్వ విద్యార్థుల వితరణ

*మొగుళ్లపల్లి,ఫిబ్రవరి20,ప్రభాతవార్త :*

తాము చదువుకున్న పాఠశాలకు ప్రింటర్ అందజేసి,తమ పాఠశాల పై మమకారాన్ని చాటుకున్నారు పూర్వ విద్యార్థులు.వివరాల్లోకి వెళితే..మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 2001..02 సంలో చదువుకున్న విద్యార్థులు ఈ మధ్యకాలంలో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.తాము చదువుకున్న పాఠశాలకు తమ వంతుగా ఉపాధ్యాయులకు,విద్యార్థులకు ఉపయోగ పడే కార్యక్రమాన్ని చేయాలని నిశ్చయించుకున్నారు.మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పింగిళి విజయపాల్ రెడ్డి కి 20 వేలు విలువ చేసే ప్రింటర్ ను పూర్వ విద్యార్థుల బృందం అందజేశారు. తమకు ఉజ్వల భవిష్యత్తు అందించిన ఉపాధ్యాయులను,పాఠశాలను మర్చిపోకుండా వారిని గౌరవిస్తూ చేసిన కార్యక్రమాలు అభినందనీయని పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిల్,చందర్.రఘుపతి, విద్యార్థులు మెటే రాణి,చెక్క సప్న. గోనెల చంద్రయ్య,గుండారాపు రమేష్,చెక్క తిరుపతి,వేముల నవీన్,గుండారాపు మహేందర్,పినగాని శేఖర్,పినగాని సతీష్,వనం భద్రయ్య, తదితర మిత్ర బృందం పాల్గొన్నారు.






## దారులన్నీ మేడారం వైపే

### -నర్సంపేట బస్టాండులో భక్తుల జనసందోహం

*నర్సంపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

రెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరను పురస్కరించుకొని నర్సంపేట పట్టణంలోని పలు గ్రామాలకు చెందిన భక్తులు మేడారం జాతరకు తరలిపోతున్నారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి ఫిబ్రవరి మాసంలో వచ్చే మేడారం జాతరకు ముందు ఈ ప్రాంతానికి చెందిన వారు మొదట ఐనవోలు, కొమురవెల్లి, వేములవాడల దర్శనాలు చేసుకున్న అనంతరం చివరిగా సమ్మక్క-సారక్కలకు తమ మొక్కులు అప్పచెప్పడం ఆనవాయితీగా మారుతోంది. నర్సంపేట నియోజకవర్గంలో నెక్కొండ, చెన్నారావుపేట, దుగ్గొండి, నల్లబెల్లి, నర్సంపేట, ఖానాపురం మండలాలతో పాటు గూడూరు, కొత్తగూడ, వరంగల్ వైపు నుంచి నర్సంపేట బస్టాండుకు చేరుకొని బస్సుల్లో ప్రయాణం చేస్తుంటారు. హైదరాబాద్, హన్మకొండ, వరంగల్ నుండి నర్సంపేట మీదుగా బస్సులు వస్తుంటాయి. దీనికి తోడు నర్సంపేట ఆర్టీసి డిపో నుంచి అధికారులు ప్రత్యేక బస్సులను మేడారంకు నడిపిస్తుంటారు. బస్టాండులో బార్కెల్లు, టెంట్లు ఏర్పాటు చేసి ప్రత్యేక కౌంటర్ ద్వారా బస్సులను వేశారు. అదేవిధంగా భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక మరుగుదొడ్లు, మూత్రశాలలను ఏర్పాటు చేశారు. మరికొంత మంది భక్తులు సొంత వాహనాలైన కార్లు, ట్రాక్టర్లలో వెళుతుంటారు. నేటి నుంచి నాలుగు రోజులు జాతర కొనసాగనుండగా ప్రజలందరు మేడారం వైపే తరలిపోతున్నారు. ఊళ్లకు ఊళ్లు మేడారం వైపే కదులుతున్నాయి. బస్టాండ్‌లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

## కార్యకర్త కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్ అందజేత

*మొగుళ్లపల్లి,ఫిబ్రవరి20,ప్రభాతవార్త :*



మండలంలోని వేములపల్లి గ్రామానికి చెందిన మేకల రాజబాబు ఇటీవల మరణించగా మృతిడి భార్య మేకల అనుష కు కాంగ్రెస్ పార్టీ 2 లక్షల రూపాయాల ఇన్సూరెన్స్ చెక్కును భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త కుటుంబానికి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లల మల్లయ్య,చంద్ర రెడ్డి,మోటపోతుల సమ్మయ్య,గంట శ్రీనివాస్ రెడ్డి,గుత్తికొండ జనార్దన్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవం..

*రేగొండ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*



రేగొండ మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో 17వ వార్షికోత్సవ వేడుకలను గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు. గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కుంకుమ పూజలు ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాడగాని వీరస్వామి జ్ఞాపకార్థం ఆయన కుమారులు మాడగాని సురేష్, యాదగాని నరేష్ గౌడ్‌లు ఆలయంలో ఏర్పాటు చేసిన ఆర్చిగేటును ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ మోడెం ఉమేష్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు మాడగాని శంకర్ గౌడ్, నాయకులు పోడేటి సుదర్శన్, గండి శంకర్, కత్తి శంకర్, పూజారి భిక్షపతి, బైరగాని వెంకన్న గౌడ్, మాడగాని సురేష్ గౌడ్, తడక శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మేడారం బస్సులలో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### -ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### -గణపురం నుండి మేడారంకు బస్సులు ప్రారంభం

*గణపురం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*



మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. మంగళవారం మండలకేంద్రంలోని కూరగాయల మార్కెట్లో పరకాల డిపోకు చెందిన బస్సు సర్వీసులను ఆర్టీసీ అధికారులతో కలిసి ఎమెమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ..మండలంలోని ప్రజలకు బస్సు సర్వీస్ ఇబ్బందులు లేకుండా మేడారంకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని, ప్రజలందరూ ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మహిళలకు మేడారంకు ఉచిత బస్సు సేవలను వినియోగించుకోవాలని కుటుంబ సమేతంగా మేడారంలోని సమ్మక్క-సారలమ్మ జాతరలను దర్శించుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, కో-ఆప్షన్ సభ్యులు చోటేమియా, పిఏసిఎస్ ఛైర్మన్ కన్నబోయిన కుమార్, జడ్పీటీసీ ముత్యాల రాజయ్య, గంగాధర్ రావు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో వసతులు కల్పించాలని ఎమ్మెల్యే వినతి



*పరకాల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

పరకాల పట్టణంలో శిథిలావస్థకు చేరిన శాఖా గ్రంథాలయంను పునరుద్దరించి వివిధ పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న నిరుద్యోగులకు సరైన వసతులు కల్పించాలని పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రేవూరి ప్రకాష్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నిరుద్యోగులు ఎమ్మెల్యేతో తమ గోడును వెల్లడించారు. పరకాల గ్రంథాలయం పురాతన భవనంలో కొనసాగుతుందని ఇరుకుగా ఉన్న భవనం సరైన వెంటిలేషన్ లేక చీకటిగా ఉంటుందని, ఉక్కపోతగా ఉంటూ కరెంట్ పోయినప్పుడు ఇన్వర్టర్ సౌకర్యం లేదని తెలిపారు. సివిల్స్, గ్రూప్ 1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4 ఇతర పోటీ పరీక్షల మెటీరియల్ లేక ఇబ్బందిగా ఉందని, కంప్యూటర్లు లేక సమాచార సేకరణ ఇబ్బందిగా ఉందని తెలిపారు. పరకాల డివిజన్ పరిధిలోని గ్రామాల నుండి దాదాపు 30మంది నిరుద్యోగులు చదువుకుంటున్నారని అన్నారు. గ్రంథాలయం ప్రాంగణంలో మూత్రశాలలు లేవని అలాగే చుట్టూ పక్కన ఉన్న వివిధ షాపుల వారు లైబ్రరీ ప్రాంగణంలో మూత్ర విసర్జన చేయడంలో దుర్వాసన వెదజల్లుతుందని అభ్యర్థులు వాపోయారు. పరకాల గ్రంథాలయంను పునరుద్దరించి సరైన వసతులు కల్పించాలని వేడుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి గ్రంథాలయాన్ని సందర్శించి పరిశీలించి లైబ్రేరియన్ విశ్వనాథ్ వివరాలు అడిగి తెలుసుకొని వెంటనే పంచాయతీరాజ్ ఏఈకి ఫోన్ చేసి నివేదిక తయారు చేసి పనులు తక్షణమే పూర్తి చేసి నిరుద్యోగులకు ఆటంకం లేకుండా చేయాలని ఆదేశించారు. అనంతరం నిరుద్యోగ అభ్యర్థులతో మాట్లాడి ఏమైనా అవసరం ఉంటే సంప్రదించాలని భరోసా ఇచ్చారు.

# మన సాంస్కృతిక సంపదను నిరంతరం కాపాడుకోవాలి

**- రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క)**



మేడారం ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

మన ప్రాచీన సాంస్కృతి సంపదను నిరంతరం కాపాడుకోవాలని, మనకట్టు బొట్టు సంప్రదాయాలు మరువద్దని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ది శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క) మేడారంలో ట్రైబల్ మ్యూజియం ఆదివాసీ కళాక్షేత్రం వద్ద జాతీయ సాంస్కృతిక పరిశోధన ట్రెనింగ్ సంస్థ వారు నిర్వహించిన జాతీయ గిరిజన నృత్య ప్రదర్శనలను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి తెలంగాణ కుంభమేళా, మేడారం మహాజాతర జరుగుతుందని సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా కోట్ల మంది భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారని, రేపు ముందు సారలమ్మ గద్దెలపైకి వస్తుందని మంత్రి తెలిపారు. ఆసియా ఖండంలోనే అతి పెద్ద జాతరగా పొందిన మేడారం జాతర మహా మారి కొద్ది గంటలోనే, వనం నుండి జనంలోకి వస్తున్న సమ్మక్క-సారలమ్మలను కొలిచిన వారికి కొంగు బంగారమే అంటూ కొనియాడారు. జీవితంలో మనం ఏ స్థాయికి ఎదిగినప్పటికి తరతరాల వస్తున్న మన కట్టుబొట్టు, సంస్కృతి, సంప్రదాయాలను మరవోద్దని, దేశంలో ఉన్న విభిన్న సాంస్కృతి సాంప్రదాయాలను మనం కాపాడుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర పండుగగా జరుపుకునే ఈ జాతర ఘనంగా నిర్వహిస్తున్నామని, జాతరకి వచ్చే ప్రతి భక్తుడికి వివిపిగా పరిగణిస్తూ వారికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించామని పేర్కొన్నారు. ఈ రోజు నుండి జాతర జరిగే ప్రతి రోజు సాయంత్రం జరిగే ఈ నృత్య ప్రదర్శనలో గిరిజనులు తమ తమ నృత్య ప్రదర్శనతో అలరిస్తారని, గోండ్ గుస్సాడి, చచ్చోయి, కొమ్ము కోయా, రేలా, నాయక్ పోడు లక్ష్మీ దేవరా, ఆంధ్ర వాగే, దండర్ ఆదివాసి నృత్యులతో అలరించనున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఐటిడిఏ పివో అంకిత్‌కుమార్, గిరిజన సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు సర్వేశ్వర్‌రెడ్డి, ఉపసంచాలకులు దిలీప్‌కుమార్, సంగ్రహాలయ అధికారి డి.సత్యనారాయణ, ఉపసంచాలకులు ఇందిరా, శైలజ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో... అటో ఇటో..!

**-ప్రాణాలతో చెలగాటం**
**-ప్రయాణికులకు రక్షణ కరువు**
**-లైసెన్స్ లేకుండానే డ్రైవింగ్**
**-మితిమీరిన వేగంతో ప్రయాణం**
**-ప్రమాదాలకు ప్రధాన కారణాలివే!**
**-తనిఖీ చేయని అధికారులు**



పరకాల- ప్రభాతవార్త:

నిబంధనలను విరుద్ధంగా రోడ్లపై ఇష్టానుసారంగా తిరుగుతున్న ఆటోలతో ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుంది. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిబంధనల మేరకు ఆటోలు, ఇతర వాహనాలు నడిపేందుకు ఆర్టీవో కార్యాలయం నుంచి లైసెన్సులు పొందాలి. లైసెన్సులు లేకున్నా ఆటోలు నడుపుతున్నందున రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పరకాల పట్టణం మున్సిపల్ పరిధిలో ఆటోల సంఖ్య గణనీయంగా పెరిగింది. పట్టణంతో పాటు అన్ని మండల కేంద్రాల్లోనూ ఇదే పరిస్థితి దాపురించింది. పట్టణాలకు చుట్టువక్కల గ్రామాలకు బస్సులు వెళ్లలేకపోవడంతో ప్రతి రోజు వేల సంఖ్యలో ప్రజలు ఆటోల మీద ఆధారపడి ప్రయాణం సాగిస్తున్నారు. అదేవిధంగా పట్టణాల్లో ఒకచోట నుంచి మారో చోటుకు వేళ్లేందుకు ప్రజలు ఆటోలనే ఆశ్రయిస్తున్నారు. ఉదయం సాయంత్రం సమయంలో రద్దీ ఎక్కువగా ఉండడంతో ఆటో డ్రైవర్లు ఇష్టారాజ్యంగా ముగ్గురు ప్రయాణికులతో ప్రయాణించాల్సిన ఆటోలో ఎనిమిది నుంచి పది మంది వరకు ఎక్కించుకొని వెళ్తున్నారు.

**పెరుగుతున్న ప్రయాణికులు....**

అనుభవం, లైసెన్స్ లేకుండా ఆటోలు నడపటంతో ప్రమాదాల సంఖ్య పెరుగుతోంది. నిబంధనల ప్రకారం 18 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే ఆటోలు నడపాలి. అయితే ఇక్కడ మైనర్లు సైతం ఆటోలు నడుపుతున్నారు. ఫలితంగా పట్టణంలో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఉదయం సాయంత్రం సమయంలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. అదేవిధంగా ఆటోలో డ్రైవర్లు మితిమీరిన వేగంతో నడుపుతూ ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారు. ఆటోలో డ్రైవర్ల పక్కన కూర్చుని ప్రయాణించేందుకు అనుమితి లేదు. కాగా డ్రైవర్ సిటీక్ల డ్రైవర్‌తో పాటు ముగ్గురు కూర్చునో ప్రయాణం చేస్తున్నారు. అదేవిధంగా ప్రయాణికుల కోసం ఆటో డ్రైవర్లు తమ ఆటోలను రోడ్డు మీదనే అన్ని నిలుపుతున్నారు. దాంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి ఆటో వెనుక వదు సంఖ్యలో వాహనాలు రోడ్డుపై నిలిచిపోతున్నాయి. బస్టాండ్ ప్రాంతాల్లో ఆటో డ్రైవర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు అంటున్నారు. ఆటో డ్రైవర్లపై పోలీసులు చర్యలు చేపట్టకపోవడంతో వారి ఆగడాలకు అంతులేకుండా పోయింది. ఇప్పటికైనా పోలీస్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# మొక్కజొన్న సాగు... వ్యాపారం బాగు



పరకాల- ప్రభాతవార్త:

పరకాల డివిజన్ పరిధిలోని మండలాల్లో రైతులు రబీ సీజన్‌లో వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటైన మొక్కజొన్న సాగుపై దృష్టి సారించారు. వర్షాభావ పరిస్థితులను అధిగమించడంతో పాటు సాగు లాభసాటిగా మారడంతో రైతులు ఆశలు పెట్టుకున్నారు. దీంతో ఈ సీజన్‌లో డివిజన్‌లో దాదాపు 3500 ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగవుతుంది. మొక్కజొన్న ఏపుగా పెరిగి, పచ్చి కంకులకు గిరాకి ఉండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**సాగు లాభాల బాట.....**

రబీలో వర్షాభావ పరిస్థితులను అధిగమించడానికి రైతులు ఆరుతడి పంటలవైపు మొగ్గు చూపుతున్నారు. ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పత్తి, వరి పంటలు ఆశించిన దిగుబడి రాకపోవడంతో రైతులు మొక్కజొన్నతో నష్టాలు పూడ్చుకోవాలని చూస్తున్నారు. ప్రస్తుతం మొక్కజొన్న కంకుల దశకు చేరడంతో చేలలో రైతులు బిజీగా గడుపుతున్నారు. గత కొన్నేళ్లుగా నామమాత్రంగా సాగయిన మొక్కజొన్న సాగు ఈ ఏడాది ఊపందుకుంది. ఎకరం మొక్కజొన్న సాగుకు రూ.30 నుంచి 35వేల ఖర్చుతో, రెండు నీటి తడులకు పంట చేతికి వస్తుండటంతో పలువురు రైతులు దృష్టి పెడుతున్నారు.

**రోజు వారి ఆదాయం...**

మొక్కజొన్న సాగుతో రైతులకే కాకుండా రోజు వారిగా వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులకు వరంగా మారింది. పరకాల పట్టణంతో పాటు శాయంపేట, దామెర తదితర ప్రాంతాల్లో పచ్చి కంకుల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. పరకాల గుడెప్పాడ్ ప్రధాన రహదారి వెంబడి పచ్చికంకులు కాల్చి విక్రయించేందుకు చిన్నపాటి పరిశ్రమ విధంగా సుమారు 30 దుకాణాలు వెలిశాయి.

## ఎన్నికల ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ సమీక్షా

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో నోడల్ కమిటీని ఏర్పాటు చేయగా మంగళవారం సాయంత్రం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ జిల్లాలో ఎన్నికలలో పాల్గొనే సిబ్బంది వివరాలు ఆన్‌లైన్లో నమోదు, ఎన్నికల సిబ్బందికి ట్రెనింగ్, ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు స్విప్ ఆధ్వరంనయలో చేట్టే కార్యక్రమాలు, ఎన్నిలకు సంబంధించిన ఫిర్యాదుత కోసం సెంటర్ ఏర్పాటు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల పరిశీలకులు, ఎన్నికలకు సంబంధించిన తదితర అంశాలపై ఈ సందర్భంగా అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్‌జీ మాట్లాడుతూ ఎన్నికల కమీషనర్ ఆదేశాల మేరకు ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లపై జిల్లాలో పదహారు మంది నోడల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్వో వై.వి.గణేష్, వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ ఎం.ఎ.భారి, జడ్పిసీఈవో విద్యులత, డిప్యూటి సీఈవో రవి, డీటీసీ శ్రీనివాస్, ఆర్అండ్‌బి డీఈ సురేష్‌బాబు, సీపీవో సత్యనారాయణరెడ్డి, అగ్రికల్చర్ జెడి రవీందర్‌సింగ్, మౌనింగ్ ఏడి నర్సిరెడ్డి, స్వీప్ నోడల్ ఆఫీసర్ హరిప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మృతిచెందిన బాలిక కేసును చేదించిన పోలీసులు

పర్వతగిరి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



మండలంలోని ఇస్లావత్‌తండాలో ఆదివారం రాత్రి చిన్నారి మృతిచెందిన కేసును మంగళవారం పోలీసులు చాకచక్యంగా చేదించగా ఈస్ట్‌జోన్ డీసీసీ పి.రవీందర్ వారిని అభినందించారు. ఇట్టికేసుపై వివరాలను వారు మంగళవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. సర్కస్ పనిచేసుకునే వారైన సమాని- స్వప్నలకు చెందిన కూతురు సంధ్య(5) అనే బాలిక మృతికి వారి దగ్గర పనిచేసే ఓ. బాల కార్మికుడే కారణమని తాను ఇంటికి పోవాలనే నెపంతో ఆ చిన్నారిని రహస్యంగా కెనాల్ వద్దకు తీసుకెళ్లి నీటిలో తోసి హత్య చేసి, ఈ హత్యకు సంబంధించి తనకేం తెలియనట్లు తిరిగి పాప ఎక్కడికిపోయిందో తెలియని చిన్నారి సంధ్య తల్లిదండ్రులతో తిరిగి తప్పించుకునే ప్రయత్నం చేశాడని పోలీసులు జోక్యంతో పూర్తి ఆధారాలతో సహా నిందిత బాలుడిని అరెస్టు చేసి హత్యలో ఉపయోగించిన మోటర్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు.

## 26వ డివిజన్ మహిళా అధ్యక్షురాలుగా సాంబరాజు నిర్మళ

ప్రభాతవార్త- కరీమాబాద్:



తెలంగాణ రాష్ట్ర అటవీపర్యాటక పర్యవరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ-మురళీధర్‌రావు ఆశీస్సులతో వరంగల్ జిల్లా 26వ డివిజన్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా ఎస్.నిర్మళ-అశోక్ కాంగ్రెస్ పార్టీ నియామక పత్రం అందించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా సాంబరాజు నిర్మళ అశోక్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి మా కుటుంబం ఎంతో సేవ చేసినందున అధ్యక్ష పదవి ఇచ్చారని ఇందుకు కొండా దంపతులకు, ఇందుకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు వారు ధన్యవాదాలు తెలిపారు. డివిజన్ అభివృద్ధికి తమవంతు నిరంతర కృషి చేస్తామని వారన్నారు.